నేటిధాత్రి®

నిత్యాన్వేషణ వార్తల సమాహారం

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

తెలుగు వార్త పత్రిక

ఆదివారం 03-08-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 110 రూ॥ 6.00

నేటిధాత్రి 9

NETI DHATHRI 9

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

ఆహ్వానం

పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ని
"పాఠక దేవుళ్ళ కోసం" "శక్తి బ్రాడ్ కాస్టింగ్స్" ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోత్సవం

ఆదివారం 03-08-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 110 రూ॥ 6.00

ఇవేనా రాజకీయాలు..

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

వీళ్లేనా మన నాయకులు!

చరిత్ర తెలియదు ..చారిత్రక విశేషాలు తెలియవు

*దేశ చరిత్రకు మూలాలు తెలియవు *చారిత్రక ఆనవాళ్ల మీద అవగాహన వుండదు *చారిత్రక సత్యాలు తెలిసిన వాళ్లు కరువౌతున్నారు
*విద్యావంతులు వస్తున్నారు..విద్యాభివృద్ధికి తోడ్పడడం లేదు *ప్రపంచ వారసత్వం మీద అవగాహన వుండదు *సమాజం గురించి తెలియదు
*సామాజిక పరిస్థితులు అర్థం కావు *సామాజిక శాస్త్రం చదివిన వాళ్లు కాదు *సమాజ శాస్త్రం గురించి అవగాహన కూడా చాలా మందిలో లేదు
*ప్రజా సమస్యలను అధ్యయనం చేయరు *పొలిటికల్ సైన్స్ చదివిన వారు కరువు *రాజకీయం కూడా ఒక శాస్త్రమనే సత్యం కూడా తెలియదు
*ప్రపంచ గతిని మార్చిన మేధావుల గురించి తెలియదు *ఉద్యమాల గురించి తెలియదు *ఉద్యమ స్ఫూర్తితో రాజకీయాలు చేయడం లేదు
*పాలనా పరమైన అంశాలు అర్థం చేసుకోరు *దేశ రాజకీయాలను ఏలే వారికి నైసర్గిక స్వరూపాలు తెలియవు
*రాష్ట్ర రాజకీయాలు చేసే వారికి భౌగోళిక పరిస్థితులు తెలియవు. *పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ గురించి అసలే తెలియదు
*ప్రజల అవసరాలు, అవస్థలు కళ్లారా చూడరు *కులాల కుంపట్లు తెలుసు..ఎన్నికలలో గెలిచేందుకు ఓట్లు కొనడం తెలుసు
*మత రాజకీయాలు తెలుసు..మత ప్రాతిపదికన పోలరైజేషన్ తెలుసు *మెజారిటీ ప్రజల ఓట్లు ఎలా సాధించుకోవాలో తెలుసు
*మైనారిటీ ఓట్లను ఎలా పొందాలో తెలుసు *ఇదే నా రాజకీయం..అన్ని పార్టీలదీ అదే తీరు.. *గెలుపు గుర్రాలుంటే చాలు
*రాజకీయాలంటే పురాణాలు కాదు *పురాణాల పునాదుల మీద రాజకీయాలు ఎల్ల కాలం సాగవు
*వేదాలు, ఉపనిషత్తులు అంటారు..వాటికి అర్థం కూడా తెలియదు *ఒక్కడికీ ఒక్క పద్యం తెలియదు
*ఆఖరుకు జాతీయ గీతం జనగనమన కంఠస్థం రాదు *జాతీయ గేయం వందే మాతరం గుక్క తిప్పుకోకుండా చదవలేదు
*మాటలు చెప్పి మోసం చేస్తున్నారు *దేశానికి వున్న గౌరవాన్ని దిగజార్చుతున్నారు

హైదరాబాద్,నేటిధాత్రి:

రాను రాను రాజకీయాలు ఎటు పోతున్నాయి. రాజకీయాలలోకి ఎటు వంటి నాయకులు చేరుతున్నారు. రాజకీయాలను ఎటు వైపు తీసుకెళ్తున్నారు. పార్టీలు ఏవైనా సరే గొర్రెల మందలా, ఒక దానికి వెనుక మరొకటి వెళ్తోంది. ఆదర్శవంతమైన రాజకీయాలు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. రాజకీయాలు అందరూ చేస్తామంటున్నారు. రాజకీయాలంటే అంత అలుసైపోయిందా? రాజకీయమంటే వ్యాపారమనుకుంటున్నారా? ప్రజా ప్రతినిది అంటే పెత్తనం చేయడం అనుకుంటున్నారా? అసలు ఈ తరం నాయకులు ఏమనుకుంటున్నారు? పార్టీలు రాజకీయాలను ఎలా వాడుకుంటున్నాయి? అధికారంలోకి వస్తే చాలనుకుంటున్నాయి. అడ్డమైన మాటలు చెబుతున్నాయి. అదికారంలో వున్న వాళ్లు ప్రతిపక్షాలను, ప్రతిపక్షాలు పాలక పక్షాలను నిత్యం తిట్టుకుంటూ, కొట్టుకుంటూ కాలం గడిపేస్తున్నాయి. ఐదేళ్ల తర్వాత మళ్లీ కొత్త ముసుగేసుకొని వస్తున్నాయి. పథకాలంటారు? సంక్షేమం అంటారు. ఎన్నికల ముందు హామీలు గుప్పిస్తుంటారు. అయినవి, కానివి అన్నీ చెబుతుంటారు. నోటికి ఏది వస్తే అది చెబుతుంటారు. ప్రతిపక్షంలో వున్నప్పుడు ప్రజలు దేవుళ్లుగా కనిపిస్తారు. గెలిచిన తర్వాత ఇచ్చిన హామీల గురించి అడిగితే దెయ్యాలుగా కనిపిస్తారు? శత్రువులుగా కనిపిస్తారు? ఓట్లు అడిగినప్పుడు మాత్రం ప్రజలు ఎంతో గొప్ప వాళ్లు. విజ్ఞులు. వివేకవంతులు. అసలు రాజకీయం అనే పదానికి చరిత్రలో ఎంతటి స్థానం వుందో తెలియదు. కాని రాజకీయాలు చేయానుకుంటారు. నాయకులు కావాలనుకుంటారు? అసెంబ్లీలో కూర్చొని అధ్యక్షా! అనాలనుకుంటారు. కుదిరితే కాలం కలిసొస్తే మంత్రి కావాలనుకుంటారు. బుగ్గ కారులో తిరగాలనుకుంటారు. జిల్లాలో చక్రం తిప్పాలనుకుంటారు. రాజకీయాలను గుప్పిట్లో పెట్టుకోవాలనుకుంటారు. ఈ ఐదేళ్లలోనే సిఎం. కూడా అయిపోతే బాగుండనుకుంటారు. తాను బతికున్నంత కాలం పదవిలో వుండాలనుకుంటారు. ఇదీ నేటి తరం రాజకీయనాయకుల ఆలోచనలు. కాని అసలు రాజకీయాలను అర్థం చేసుకున్నామా? రాజకీయాలకు అసలైన మూల సూత్రమేమిటి? ఒక నాయకుడికి వుండాల్సిన లక్షణం ఏమిటి? అనేది ఏ నాయకుడు ఆలోచించుకోవడం లేదు. కనీసం తెలుసుకోవాలనుకోవడం లేదు. దేశ చరిత్ర తెలియదు. దేశ రాజకీయ ముఖ చిత్రం తెలియదు. చారిత్రక విశేషాలు తెలియదు. చారిత్రాత్మక అంశాలు తెలియవు. దేశ చరిత్రకున్న మూలాలు తెలియవు. ఒక నాయకుడికి ఇవన్నీ తెలియాల్సిన అవసరం వుందా? అనే ప్రశ్న కూడా ఉత్పన్నం కావొచ్చు. కాని ఈ తరం నాయకులు అవసరం. ఎందుకంటే మన దేశ విస్తీర్ణం, భౌగోళిక అంశాలపై నాయకులకు ఖచ్చితమైన అవగాహన వుండాలి. అప్పుడే దేశ రాజకీయాలలో సంపూర్ణమైన మార్పులు వస్తాయి. ఎందుకంటే ఒకప్పుడు ఆదర్శవంతమైన రాజకీయాలు చేసిన నాయకులే ఎక్కువగా వుండేవారు. వారిలో ఉన్నత విద్యావంతులు, దేశ రాజకీయాలపై అవగాహన వున్న వాళ్లు మాత్రమే ఎన్నికౌతూ వచ్చేవారు. కాని ఇప్పుడు పార్టీల బలం, బలగం, అర్థబలం, అంగబలం వుంటే చాలు నాయకులౌతున్నారు. గతంలో ఎలాంటి నాయకుడైనా సమాజం గురించి ఆలోచించేవారు. తన నియోజకవర్గం అభివృద్ధి గురించి ఎక్కువ సమయం వెచ్చించేవారు. ఇప్పుడున్న నాయకులు ప్రజా సేవకన్నా, వ్యాపారాలపై దృష్టిపెడుతున్నారు. ప్రజలను గాలికి వదిలేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే వచ్చే ఎన్నికల్లో గెలవాలంటే సంపాదించుకోవద్దా? అని నేరుగానే సమాధానం చెబుతున్నారు. రాజకీయాలు చేయాలనుకునేవారికి మన దేశమమే కాదు, అంతర్జాతీయ రాజకీయాలు కూడా తెలియాలి. తెలుసుకోవాలి. ప్రపంచం ఎలా ముందుకు వెళ్తోంది. మనం ఎక్కడ వెనుకబడి వున్నామన్నది కూడా అధ్యయనం చేయాలి. దేశ విదేశాలలో జరుగుతున్న అభివృద్ధి మీద అవగాహన పెంచుకోవాలి. పారిశ్రామిక ప్రగతిని అంచనా వేయాలి. మన దేశ ఆర్థిక పురోగతి కోసం ఎలా ముందుకు వెళ్లాలి. అనే అంశాలపై సంపూర్ణమైన జ్ఞానం నాయకులకు కావాలి. ప్రపంచం కుగ్రామమైపోయింది. ఇంటర్ నెట్ చేతిలో వుంది. ప్రపంచమంతా అరచేతిలోకి వచ్చేసింది. నాయకులకు సమాజం మీద పూర్తి అవగాహన కావాలి. సామాజిక శాస్త్రం చదివి వుండాలి. ఒకప్పుడు టెక్నికల్ విద్య అందుబాటులో లేకపోవడం పెద్ద లోటుగా వుండేది. ఇప్పుడు సోషల్ ఇంజనీరింగ్ తెలియకపోవడంతో తీరని నష్టం జరుగుతోంది. గతంలో ప్రతి యూనివర్సిటీలోనూ చరిత్ర, సోషియాలజీ, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థులు ఎక్కువగా చదువుకునేవారు. అందుకే ఆ రోజుల్లో ప్రజా ఉద్యమాలు ఎక్కువగా వచ్చేవి. ఇప్పుడు పదో తరగతి వరకు కూడా భూగోళం, చరిత్ర, అర్థశాస్త్రం, పౌరశాస్త్రం వుంటున్నాయి. కాని అవి మార్కుల కోసం మాత్రమే చదువుతున్నారు. ఎక్కువగా లెక్కలు, సైన్స్ మాత్రమే అభ్యసిస్తున్నారు. మిగతా సబ్జెక్టులను వదిలేస్తున్నారు. ముఖ్యంగా కార్పోరేట్ విద్య వ్యాపారమైపోవడంతో, ఈ సబ్జెక్టులు విద్యార్థులకు దూరమౌతున్నాయి. ఇప్పటి విద్యార్థులకు రాజకీయాలు అంటే నాయకులు, పాలకులు, ప్రతిపక్షాలు అనే మాట తప్ప మరొకటి తెలియదు. మన ఓట్లేసి గెలిపిస్తున్న ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారన్న ఆలోచన కూడా ఈ తరానికి అవసరం లేకుండాపోతోంది. అదేదో సినిమాలో చెప్పినట్లు తిన్నామ, పడుకున్నామా, తెల్లారిందా? అన్నట్లు లక్షలు ఖర్చు పెట్టి చదువుకున్నామా? ఉద్యోగం వచ్చిందా? జీవితంలో స్థిరపడిపోయామా? అన్నదే ఆలోచిస్తున్నారు. స్కిల్ అనే పదం రాజ్యమేలుతోంది. నైతికత అనేది దూరమైపోయింది. దాంతో దేశంలోనే కాదు, విదేశాలలో చదువులు, ఉద్యోగాలు చేస్తున్నారు. దేశాన్ని మర్చిపోతున్నారు. తల్లిదండ్రులనే కాదనుకుంటున్నారు. ఇలాంటి రోజుల్లో ఖచ్చితంగా నాయకులకు సమాజ శాస్త్రం తెలియాలి. కుటుంబ వ్యవస్థలు నిర్వీర్యం కాకుండా చూడాలి. ఉన్నత లక్ష్యాలున్న సమజాన్ని తీర్చిదిద్దే బాధ్యత నాయకులే తీసుకోవాలి. సమాజ శాస్త్రం గురించి తెలియని నాయకులకు ప్రజా సమస్యలు కూడా తెలియవు. పట్టవు. ఇవన్నీ తెలియాలంటే అసలైన రాజకీయ మూల సిద్ధాంతాలను తెలియజేసే పొలిటికల్ సైన్స్ అనే పదమే చాలా మంది రాజకీయ నాయకులకు తెలియదు. పొలిటికల్ అనే పదం ఎక్కడి నుంచి వచ్చిందో తెలియదు. సోషియో ఎకనామిక్స్ అంటే ఏమిటో అవగాహన లేదు. పాలిటీ అంటే అర్థంకూడా ఎవరికీ తెలియకుండాపోతోంది. రాజకీయం కూడా ఒక శాస్త్రమన్నది తెలియని నాయకులు రాజకీయాలు చేస్తున్నారు. ప్రజలను పాలిస్తున్నారు. చిరిత్రలో సోక్రటిస్ దగ్గర నుంచి ఎంత మంది రాజకీయ విజ్ఞానవంతులున్నారో తెలియదు. రూసో అనే రాజనీతిజ్ఞుడు కొన్ని వందల సంవత్సరాల క్రితమే మనిషి బానిస సంకెళ్లలలో వున్నాడని ఎందుకన్నాడు? అనేది తెలియదు. మాకియా వెల్లి లాంటి రాజనీతిజ్ఞుడు రాజకీయాలు, నాయకులకు గురించి ఏం చెప్పారన్నది ప్రతి నాయకుడు తెలుసుకోవాలి. అరిస్టాటిల్ ఏమని చెప్పాడు. ఆడమ్ స్మిత్ ఏమని చెప్పారు తెలుసుకోవాలి. ఆఖరుకు మన ఆమర్త సేన్ మన దేశ ఆర్థిక వ్యవస్థ గురించి ఏం చెప్పారన్నది ఎంత మందికి తెలుసు. మన దేశ మొదటి ఆర్థిక శాఖ మంత్రి ఎవరికి తెలుసు. పంచ వర్ష ప్రణాళికల రూపకర్త మహలోనుబిస్ గురించి ఎంత మంది నాయకులు తెలుసుకున్నారు. ఇవేవీ తెలియదు. కాని నాయకులమౌతాం. గెలుస్తాం. పాలిస్తాం..ఇదేనా రాజకీయం అంటే ఇదేనా? రాజకీయాలంటే చెప్పడానికి పురాణాలు కాదు. రాజకీయమంటే వర్తమానం. ప్రజల సమస్యలు తెలుసుకోవడం మర్చిపోతున్నారు. కులం, మతం అంటున్నారు. మెజార్టీ ఓట్ల గురించి లెక్కలేసుకుంటారు. మైనార్టీ ఓట్లు ఎటు వైపు అని మాట్లాడుకుంటారు. అంతే తప్ప వారి అభ్యున్నతి ఇన్ని సంవత్సరాలైనా ఎందుకు మారడం లేదని ఆలోచించరు. ఇంత పెద్ద మన ప్రజాస్వామ్య వ్యవస్థలో, ప్రపంచానికే ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య దేశంలో మన జాతీయ గీతం కంఠస్తంగా వచ్చే నాయకులు ఎంత మంది? వారికి ఆ గీతంలో వున్న అర్థం, పరమార్థం ఎంత మంది నాయకులకు తెలుసు. మన జాతీయ గేయం వందేమాతరం చూడకుండా చదవగలిగే వాళ్లు ఎంత మంది? అసలు వీటిలో జాతీయ గీతం, జాతీయ గేయం ఏదో చెప్పలేరు. మన జాతీయ జెండా ఎంత పొడవు విస్తీర్ణంలో వుండాలో తెలియదు. నిజం చెప్పాలంటే రాజకీయ నాయకులు ఏదీ తెలియడం లేదు. కాని నాయకులౌతున్నారు. మనల్ని పాలిస్తున్నారు. ఇదీ మన దౌర్భాగ్యం. అంతే...!

TQRCG

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోదయం

ఆదివారం 03-08-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 110 రూ॥ 6.00

20 విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

వారణాసి పర్యటనలో ప్రారంభించిన ప్రధాని మోడీ

వారణాసి, నేటిధాత్రి:
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,000 కోట్లు బదిలీ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. అంటే, ఒక్కో విడతలో రూ.2,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధానమంత్రి మోదీ నుంచి రూ.9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు. వారణాసి పర్యటనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు- శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహా రకరకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరుచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కర్యక్రమంలో సిఎం యోగి తదితరులు పాల్గొన్నారు.

లోక్ సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

- బీజేపీకి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు
- దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి
- తాము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం
- అధికారులు రిటైర్ అయినా పట్టుకుని శిక్షిస్తాం
- కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు.
ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ

ప్రపంచ వ్యాప్తంగా మోడీ హవా

రైతుల అభివృద్ధే లక్ష్యం

- రైతలకు అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం
- రైతులు ఆర్థికంగా లబ్ది పొందాలన్నదే నా లక్ష్యం
- వీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' ప్రారంభించిన చంద్రబాబు
- అన్నదాత సుఖీభవ ద్వారా 46,85,838 మంది రైతులకు లబ్ధి
- దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాం
- అన్నదాత సుఖీభవ పోర్టల్ లో ఫిర్యాదులకు అవకాశం
- పథకం ప్రారంభించాక రైతులతో సీఎం చంద్రబాబు ముచ్చట్లు

12 లో

బీసీ రిజర్వేషన్‌లు తగ్గించేందుకు కాంగ్రెస్ కుట్రలు

- ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు కోసం
- సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్ ,నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం , తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై బట్టకాల్చి మీద వేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలం గాణ అని ఉద్ఘాటించారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్

12 లో

మోడీని ఓడిస్తాం

దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

- సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం
- దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్
- పదవులను త్యాగం చేసిన ఘనత సోనియాది
- రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ
- 75 ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ
- మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం
- కాంగ్రెస్ న్యాయ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

12 లో

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్

బనకచర్ల ప్రాజెక్టుకు మేము వ్యతిరేకం

ఎంతటి పోరాటానికి అయినా సిద్ధం



హైదరాబాద్ ,నేటిధాత్రి:
పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టును తమ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. బనకచర్లపై ఏపీ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలు సరైనవి కావని తెలిపారు. లోకేష్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పోలవరం బనకచర్లకు పర్యావరణ అనుమతి లేదని, వ్యతిరేకించిందని గుర్తుచేశారు. ఇవాళ(శనివారం)తెలంగాణ సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిట్ చాట్ చేశారు.
తానే స్వయంగా తన లెటర్ హెడ్‌పై కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశానని స్పష్టం చేశారు. బనకచర్లను ఆపేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పుకొచ్చారు. బనకచర్లపై తమ స్టాండ్ క్లియర్‌గా ఉందని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని.. గులాబీ నేతలు పబ్లిసిటీ కోసం మాత్రమే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు జాగ్రత్తలు తీసుకుంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు. బీఆర్ఎస్ గాలి మాటలు తప్ప వాస్తవం లేదని విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టుకు తాము వ్యతిరేకమని.. ఎంతటి పోరాటానికి అయినా తాము సిద్ధమని ఉద్ఘాటించారు. కేంద్ర బీజేపీతో టీడీపీ పొత్తు ఉందని మంత్రి నారా లోకేష్ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పోలవరం బనకచర్ల ఇల్లీగల్ ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.

2036 లక్ష్యం

- యువతను క్రీడల వైపు మళ్ళిస్తున్నాం
- అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేయత్నం
- మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడి

హైదరాబాద్, నేటిధాత్రి:
యువతను క్రీడల వైపు మళ్ళిస్తూ ,అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దుటకు తెలంగాణ క్రీడల పాలసీని

12 లో

ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి: హరీశ్‌రావు

హైదరాబాద్,నేటిధాత్రి:
కరోనా ప్రజల జీవితాల్లో అనేక మార్పులు తీసుకొచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆరోగ్యం పట్ల క్రమశిక్షణ ఉండాలని కరోనా ప్రపంచానికి నేర్పించిందని తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళా నిలయంలో జరిగిన మహిళా యోగా పోటీల కార్యక్రమానికి హరీశ్‌రావు ముఖ్యమంత్రిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. అభివృద్ధి అంటే నాలుగు కాలేజీలు, నాలుగు రోడ్లు, నాలుగు స్టేడియాలు కట్టడం కాదని.. ప్రజల జీవన ప్రమాణాలు మారాలని అన్నారు. ఆరోగ్య సిద్ధిపేటే..అభివృద్ధి సిద్ధిపేట అని వ్యాఖ్యానించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అది అభివృద్ధి అని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండటం కూడా అభివృద్ధిలో భాగమవ్వాలని కోరారు. ఆరోగ్యమే మహా భాగ్యమని పెద్దలు అన్నారని.. లక్షలు ఖర్చుపెట్టి హాస్పిటల్లో నయం చేసుకునే కన్నా స్వీయ క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.
పిల్లలు ఫిజికల్ గేమ్స్ ఆడటం మానేసి.. ఆన్‌లైన్ గేమ్స్ మొదలు పెట్టారని హరీశ్‌రావు అన్నారు. ఇవ్వాళ తల్లులు కూడా పిల్లలకు స్మార్ట్ ఫోన్ ఇస్తున్నారని.. పిల్లలకు అన్నం తినిపించడం ఈజీ అయ్యింది కానీ అది మంచిది కాదని హితవుపలికారు. యోగా మనలో మానసిక ఒత్తిడిని దూరం చేస్తుందని అన్నారు. యోగా చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని, మన శరీరాన్ని బాగా ఉంచుకోవచ్చని తెలిపారు. మంచం మీద పడ్డాక ఎంత బాధపడ్డా ఏం రాదని అన్నారు. అందుకే తప్పకుండా అందరూ యోగా చేయడం నేర్చుకోవాలని సూచించారు. ప్రతిరోజూ అవుట్ డోర్స్ గేమ్స్ ఆడాలన్నారు. జంక్ ఫుడ్ తినవద్దని సూచించారు. మితమైన ఆహారంతోనే అమితమైన ఆరోగ్యమని అన్నారు. యోగా, గేమ్స్ వల్ల ఓటమిని జీర్ణించుకునే శక్తి వస్తుందని చెప్పారు. జీవితంలో ఒడిదొడుకులు నేర్చుకుంటారని అన్నారు. సిద్ధిపేట ఈ రోజు జాతీయ స్థాయిలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు.

నేటిధాత్రి®

నిత్యాన్వేషణ వార్తా నిలయం

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 03-08-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 110 రూ॥ 6.00

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

పక్కా ప్రాక్టికల్ పొలిటీషియన్!

- రాజకీయ ప్రయోగ శాలలో రేవంత్ రెడ్డి గెలిచి నిలిచాడు
- కేసీఆర్‌ను కొడితే గాని ఆ స్థాయి నాయకుడిని కాలేననుకున్నాడు
- న్యూటన్ థర్డ్ లా పక్కగా ఫాలో అయ్యాడు
- తెలంగాణకు అందుకే సీఎం అయ్యాడు
- దటీజ్ రేవంత్ రెడ్డి అని నిరూపించుకున్నాడు
- గెలవడం కోసం బంతిలా అనేక ఇబ్బందులు పడ్డాడు
- పడిన ప్రతిసారి రెట్టింపు ఉత్సాహంతో ఎదురొడ్డి నిలబడ్డాడు
- ఇలాంటి రాజకీయ ప్రయత్నం అందరి వల్ల సాధ్యం కాదు
- అలాంటి ప్రయోగాలకు ఎవరూ సిద్ధపడరు
- కేసీఆర్ ను పదే పదే రెచ్చగొట్టాడు. • కేసీఆర్ చేత అణిచివేతకు గురయ్యాడు
- కేసీఆర్‌ను ఎదరించి నిలవడమే రాజకీయ గమ్యమనుకున్నాడు
- కేసీఆర్‌ను గెలిచి రాజకీయ శూన్యత తెస్తేనే సీఎం అవుతా అనుకున్నాడు
- తన లక్ష్యం కోసం గురిని కేసీఆర్‌పైకి ఎక్కిపెట్టాడు
- కేసీఆర్ ను ప్రజల్లో దోషిగా నిలబెట్టాడు. • అందుకోసం జైలును కూడా లెక్క చేయలేదు. • కీలక సమయాలలో కూడా కుటుంబానికి దూరమయ్యాడు
- ఎప్పటికైనా తన రోజు వస్తుందని బలంగా నమ్మాడు. • తెలంగాణ ఉద్యమ, సాధన నాయకుడిని ఓడించాడు
- తెలంగాణ ప్రజలకు కేసీఆర్‌ను దూరం చేసి ఎదురులేని నాయకుడయ్యాడు. • నిజం చెప్పాలంటే రేవంత్ రెడ్డి అసలైన రాజకీయ ఏకలవ్యుడు

సీఎం కావడం కోసం కేసిఆర్ తెలంగాణ ఉద్యమం ఎంచుకున్నాడు

రేవంత్ రెడ్డి సీఎం కావడం కోసం కేసీఆర్ తో తలపడి విజయం సాధించాడు

తెలంగాణ చరిత్ర లో కేసీఆర్‌తో సమాన రాజకీయ చరిత్ర లిఖించుకున్నాడు

హైదరాబాద్,నేటిధాత్రి:

తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పక్కా ప్రాక్టికల్ పొలిటీషియన్ అని చెప్పడంలో సందేహమే లేదు. అలాంటి రాజకీయ నాయకుడు దేశంలోనే ఎవరూ లేరు. అంతగా రాజకీయాలను ఆయన చాలెంజ్‌గా తీసుకున్నారు. అలా తీసుకొని విజయం సాధించారు. ఎంతో మంది యువ నాయకులు ఆదర్శంగా నిలుస్తున్నారు. సహజంగా రాజకీయాలలో పదవుల కోసం నాయకులు ఎదురుచూస్తుంటారు. అవకాశాల కోసం పడిగాపులు పడుతుంటారు. పార్టీ పెద్దల ఆశీస్సులకోసం ఆరాపడుతుంటారు. రేవంత్ రెడ్డి రాజకీయం మొత్తం చూస్తే ఎక్కడా ఆయన పదవులకోసం ఎవరి ముందు నిలబడ్డది లేదు. ఎవరినీ మెప్పించాలని చూడలేదు. ప్రజలను నమ్ముకున్నాడు. ప్రజలతో కలిసి రాజకీయం చేశాడు. ప్రజలకు సేవ చేస్తూ గుర్తింపు పొందారు. పోరాటం చేస్తూ నిలబడ్డాడు. పోరాటమే జీవితం చేసుకున్నాడు. ఆయన పడిన రాజకీయ కష్టం అంతా ఇంతా కాదు. అందుకే అతి చిన్న వయసులో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే ఇక్కడ ఒక కీలకమైన విషయంకూడా చెప్పొచ్చు. రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్ దృష్టిలో తెలంగాణ వాది కాదు. అయినా ప్రజలు రేవంత్ రెడ్డిని నమ్మారు. అదే రాజకీయాల్లో అసలైన మ్యాజిక్ అని చెప్పకతప్పదు. తెలంగాణలో ఓ ఇరవై ఏళ్లపాటు రాజకీయ శూన్యత వుండదని బిఆర్ఎస్ అనుకున్నది. కేవలం పదేళ్ల కాలంలోనే కేసిఆర్ లాంటి నాయకుడి పాలన అంతమౌతుందని ఎవరూ ఊహించలేదు. కాని ఉమ్మడి రాష్ట్రంలోనే సిఎం. కావాలన్న ఆశతో, ఆలోచనలో అడుగులు వేసిన రేవంత్ రెడ్డి తెలంగాణకు రెండో సిఎం కావడం అనేది సామాన్యమైన విషయం కాదు. అందుకోసం ఆయన ఎదుర్కొన్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఒక్క మాటలో చెప్పాలంటే రేవంత్ రెడ్డి న్యూటన్ థర్డ్‌లాను పక్కగా ఫాలో అయ్యారు. రాజకీయాన్ని ఏకంగా తన ప్రయోగ శాలను చేసుకున్నాడు. ఎట్టిపరిస్థితుల్లో కేసిఆర్‌ను కొడితే తప్ప తాను సిఎం. కాలేనని బలమైన సంకల్పం తీసుకున్నాడు. తన ఆశయానికి అనుగుణంగా తెలంగాణ వచ్చింది. తన ఆశల సాధనకు సిఎం. కావాలన్న మార్గ ఏర్పడింది. ఇప్పుడు కాకపోతే ఇక మరెప్పుడూ కాలేమన్న నిర్ణయంతో రేవంత్‌రెడ్డి ముందుకెళ్లారు. తాను గెలవడం కోసం బంతిలా అనేక సార్లు ఒత్తిళ్లకు గురయ్యారు. అవి సామాన్యమైనవి కాదు. తెలంగాణ వచ్చిన తొలినాళ్లలో ఆయన తెలుగుదేశం పార్టీలో వున్నారు. ఆ పార్టీ ఆలోచనలు అమలు చేయాలనుకున్నారు. అందులో రాజకీయంగా ఎలాంటి తప్పు లేదు. ఎందుకంటే రాజకీయపార్టీ నడుపుతున్నప్పుడు రాజకీయాలే చేస్తామని అనేకసార్లు కేసిఆర్ చెప్పిన సంగతి తెలిసిందే. కేసిఆర్ చేస్తే రాజకీయం, ఇతరులు చేస్తే అరాజకీయమెలా అవుతుంది. అందుకే కేసిఆర్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డిని ఎదగకుండా చేయాలన్న ఆలోచనతో ఎంత ఒత్తిడికి ప్రయత్నం చేసినా, అంతే వేగంగా రేవంత్‌రెడ్డి నిలబడ్డాడు. అది కేసిఆర్‌కు కంటి మీద కునుకు లేకుండా చేసింది. ఒక దశలో రేవంత్ రెడ్డి ఇంటి నుంచి బైటకు రాకుండా కట్టడి చేశారు. రోడ్లమీద ఎక్కడ పడితే అక్కడ అదుపులోకి తీసుకున్నారు. రేవంత్‌రెడ్డి ప్రజలకు దగ్గర కాకుండా చూసుకున్నారు. నిజం చెప్పాలంటే ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా రేవంత్ రెడ్డి ఎంత ఒత్తిడికి గురయ్యారో..పాలకపక్ష నేతగా కేసిఆర్ కూడా అంతకన్నా ఎక్కువ ఒత్తిడిని అనుభవించారు. అందుకే అడుగడుగునా రేవంత్‌రెడ్డిని అణిచివేయాలని చూశారు. కాని కుదరలేదు. జననేతగా రేవంత్‌ను ప్రజలు గుర్తించారు. గుండెల్లో పెట్టుకున్నారు. కేసిఆర్‌నుపక్కన పెట్టేశారు. పడిన ప్రతిసారి కేసిఆర్‌కు ఎదురొడ్డి నిలబడ్డాడు. పదే పదే జైలుకు పంపితే మానసికంగా రేవంత్ రెడ్డిని దెబ్బకొట్టాలని చూశాడు. చిన్న విషయాల మీద పదే పదే అరెస్టులు చేశారు. అయినా రేవంత్‌రెడ్డి బెనకలేదు. తొనకలేదు. దాంతో ఎలాగైనా రేవంత్ రెడ్డి కూతరు నిశ్చితార్థ సమయంలో కూడా ఇబ్బందులకు గురి చేశారు. ఒకప్పుడు కేసిఆర్‌ను బలంగా సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఎదుర్కొంటున్నట్లు కనిపించారు. దాంతో ఆయనను ఒకసారి జైలుకు పంపించారు. జగ్గారెడ్డి ఆత్మస్థైర్యం మీద దెబ్బకొట్టారు. అప్పటి నుంచి జగ్గారెడ్డి సైలెంట్ అయ్యారు. కేసిఆర్‌కు ఎంతో కొంత అనుకూలంగా మారాడు. సరిగ్గా ఇదే ఫార్ములా రేవంత్‌రెడ్డి మీద కూడా ప్రయోగించాలని చూశారు. కాని కుదరలేదు. ఇతర నాయకుల లాగా ఒత్తిడికి తలొగ్గి రేవంత్ రెడ్డి దారికి వస్తాడనుకున్నారు. కాని కేసిఆర్ ఆశలు ఫలించలేదు. నిజం చెప్పాలంటే ఇలాంటి రాజకీయ ప్రయోగం మరే నాయకుడి వల్ల కాదు. అది కేవలం ఒక్క రేవంత్‌రెడ్డి వల్లనే సాధ్యమైంది. పదే పదే జైలుకు పంపడాన్ని కూడా ఒకదశలో రేవంత్ రెడ్డి చాలా చిన్న విషయంగా మార్చుకున్నారు. దాంతో కేసిఆర్‌కు ఏం చేయాలో అర్థంకాని పరిస్థితిని రేవంత్‌రెడ్డి సృష్టించారు. ఇదీ అసలైన రాజకీయమని చెప్పక తప్పదు. రాజకీయాల్లో ఒకప్పటి ప్రయోగాలు వేరు. ఇప్పుడున్న రాజకీయాల్లో ప్రయోగాలకు చాల వ్యత్యాసముంది. ఒకప్పుడు రాజకీయ ప్రయోగాలలో వ్యక్తిగత కక్షలు వుండేవికాదు. మొత్తం పార్టీ ప్రయోగాలు వుండేవి. కాని ఇప్పుడు నాయకుల టార్గెట్‌గా ప్రయోగాలు సాగుతున్నాయి. ఏ పార్టీలో నైనా ఒకరో ఇద్దరు నాయకులను టార్గెట్ చేస్తున్నారు. దాంతో మిగత నాయకులంతా సైలెంట్ అవుతున్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో వున్నప్పుడు రేవంత్ రెడ్డి ఒక్కడు మాత్రమే పోరాట యోధుడిగా కనిపించారు. మిగతా నాయకులెవ్వరూ రేవంత్‌కు మద్దతుగా వెళ్లిన సందర్భాలు కూడా లేవు. అయినా ఒకే ఒక్కడుగా కేసిఆర్‌ను, బిఆర్ఎస్ మొత్తం పార్టీని ఎదుర్కొన్నాడు. అందుకే రేవంత్ రెడ్డి సిఎం.అయ్యారు. తాను సిఎం. కావడానికి ఒక రకంగా చెప్పాలంటే రేవంత్ ఆడిన రాజకీయం చాలా విచిత్రమైనది. పదే పదే కేసిఆర్‌ను ఆనాడు రేవంత్ రెచ్చగొట్టేవారు. తనను అణివేయాలన్న ఆలోచన కేసిఆర్‌కు వచ్చేలా చేసేవారు. కేసిఆర్ చేత రేవంత్ రెడ్డి ఇబ్బందులు పడుతున్నాడు. అణివేయబడుతున్నాడని ప్రజల్లో సానుభూతి పెరిగేలా చేసుకున్నాడు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డి మాస్టర్ ప్లాన్ సక్సెస్ అయ్యింది. ఎందుకంటే కేసిఆర్‌ను ఎదిరించి నిలవడమే రాజకీయ గమ్యమనుకున్నాడు. ఇలా ఏ నాయకుడు నిర్ణయం తీసుకోలేదు. కాంగ్రెస్ గాలి వస్తే గెలుస్తాం. లేకుంటే ప్రతిపక్షంలో కూర్చుందామన్న ఆలోచనలు చేసిన వారే అందరూ. కాని పార్టీని అధికారంలోకి తీసుకొస్తే తాను ముఖ్యమంత్రిని అవుతానన్న సంకల్పంత రేవంత్ రెడ్డి రాజకీయంచేశారు. అక్కడ కూడా కొన్ని సార్లు విఫలమయ్యారు. అయితే ఇక్కడ చెప్పుకోవాల్సిన మరో విషయమేమిటంటే రేవంత్ రెడ్డి కేవలం కేసిఆర్ నుంచే కాదు సొంత పార్టీనుంచి కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాళ్లల్లో కట్టెలు పెట్టే నాయకులు కాంగ్రెస్‌లో ఎక్కువ. అటు పార్టీలో అసమ్మతి వాదులను , ఇటు కేసిఆర్‌ను ఏక కాలంలో ఎదుర్కొంటూ నిలబడ్డాడు. కేసిఆర్‌ను గెలిచి రాజకీయ శూన్య తేవాలని చూస్తున్న సమయంలో సొంత పార్టీ కుట్రలను పెద్దగా పట్టించుకోలేదు. పార్టీలో పెద్ద నాయకులు చేసిన ఆరోపణలను ఎప్పుడూ సీరియస్‌గా తీసుకోలేదు. ఎప్పుడైతే ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు వస్తుందన్న సంకేతాలు అందిన తర్వాత రేవంత్ రెడ్డి తన అసలైన రాజకీయం మొదలు పెట్టారు. తన లక్ష్యాన్ని పూర్తిగా కేసిఆర్ మీద ఎక్కుపెట్టారు. చెవిలో జోరిగాలాగా మారుతున్నకొంత మందినా యకులను పక్కన పెట్టేశారు. అటు కేసిఆర్‌ను ప్రజల్లో దోషిగా నిలబెట్టేందుకు శతవిధాల కృషి చేశారు. రేవంత్‌రెడ్డి అదృష్టమో. .కేసిఆర్ దురదృష్టమో గాని సరిగ్గా ఎన్నికలకు దగ్గర సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టులో పగుళ్లు వచ్చాయి. ఇక రేవంత్‌రెడ్డి చెలరేగిపోయారు. కేసిఆర్‌ను ఓ ఆట ఆడుకున్నారు. కేసిఆర్‌ను ఆ క్షణం తెలంగాణుకు విలన్ అని చెప్పి నమ్మించడంలో సక్సెస్ అయ్యారు. తెలంగాణ ఉద్యమ సాధకుడు అని చెప్పుకునే కేసిఆర్‌ను ప్రజలకు దూరం చేసి తెలంగాణ రాజకీయాల్లో ఎదురు లేని నాయకుడయ్యారు. రేవంత్‌రెడ్డి అసలైన ఏకలవ్య రాజకీయ నాయకుడు. తాను సిఎం కావడం కోసం కేసిఆర్ తెలంగాణను ఎంచుకున్నారు. రేవంత్ రెడ్డి సిఎం కావడం కోసం కేసిఆర్‌తో తలపడి గెలిచారు. తెలంగాణ చరిత్ర పాలనలో కేసిఆర్‌తో సమానమైన చరిత్ర రేవంత్ రెడ్డి లిఖించుకున్నారు.

TQRCG

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయండి

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
03-08-2025 ఆదివారం

కల్వకుర్తిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి ముందు ఉద్రిక్తత

కల్వకుర్తి, నేటిధాత్రి: కల్వకుర్తి పట్టణానికి చెందిన సాబేర్ చాతి నొప్పి భరించలేక వెంకటరమణ ఆసుపత్రికి రాత్రి వెళ్లగా డ్యూటీ డాక్టర్లు పరీక్షించి ఈసీజీ తీసి,కొన్ని మందులు ఇచ్చి ఇంటికి పంపించారు, ఇంటికి వెళ్లిన కాసేపటికి సాబేర్(46) కుప్పకూలిపోవడంతో మళ్లీ అతన్ని ఆసుపత్రికి తరలించారు పరీక్షించిన డ్యూటీ డాక్టర్ అప్పటికే సాబేర్ గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు, ఈసీజీ తీసినప్పుడే సమస్య చెప్పి ఉంటే మేము మెరుగైన వైద్యం కోసం వెళ్లే వాళ్ళమని వైద్యుల నిర్లక్ష్యం వల్లే సాబేర్ మృతి చెందాడంటూ, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఆసుపత్రిలో మృతుడి బంధువులు పెద్ద ఎత్తున ఆందోళన దిగారు.వెంకట రమణ ఆసుపత్రి లో అనుభవం లేని డాక్టర్ లు ఎంబీబీఎస్ చదవకున్న వైద్యం చేస్తున్నారు అని ఇలాంటి ఆసుపత్రిని సీజ్ చేసి మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు.

మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

▶▶ మాజీ సర్పంచుల జేఏసీ స్టేట్ ప్రెసిడెంట్ అక్కనపల్లి కరుణాకర్ డిమాండ్

సిరిసిల్ల, (నేటిధాత్రి) రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ సర్పంచులు 2019 -24 సంవత్సరానికి పని చేసినటువంటి మాజీ సర్పంచులు సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ పెట్టడం జరిగినది. మాజీ సర్పంచుల జేఏసీ స్టేట్ ప్రెసిడెంట్ అక్కనపల్లి కరుణాకర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ కాలనీలో, గ్రామాల్లో సర్పంచులు చేసినటువంటి అభివృద్ధి పనులకు ఇంతవరకు బిల్లులు చెల్లించలేదు. గత ప్రభుత్వ కాలం పోయి నూతన ప్రభుత్వం వచ్చినాక కూడా బిల్లులు చెల్లించకపోవడం వల్ల చాలామంది సర్పంచులు తమ ఇల్లు, పొలాలు తాకట్టు పెట్టి గత ప్రభుత్వంలో సర్పంచుల సొంత నిధులతో ఖర్చు పెట్టించి నా గత బిఆర్ఎస్ ప్రభుత్వం. నేడు నూతన ప్రభుత్వంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు ఇవ్వకుండా పోవడం వల్ల మాజీ సర్పంచులకు కుటుంబ పరంగా మరియు ఆర్థిక పరంగా నష్టపోయారని సర్పంచుల జిల్లా ఫోరం పేర్కొన్నారు. అంతేకాకు ండా గత ప్రభుత్వంలో సర్పంచులు కట్టించినటువంటి కార్యాల యాలల్లో నేడు నూతనంగా వచ్చిన ప్రభుత్వ, అధికారులు గానీ నాయకులు గానీ ఉండలేరా అని ప్రశ్నించడం జరిగినది. కాబట్టి వెంటనే మాజీ సర్పంచుల బిల్లులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేయాలని ప్రెస్ మీట్ ద్వారా కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ సర్పంచుల జేఏసీ స్టేట్ ప్రెసిడెంట్. అక్కనపల్లి కరుణాకర్ జిల్లా అధ్యక్షులు దుమ్మ అంజయ్య. గుణాల లక్ష్మణ్. సిరికొండ శ్రీనివాస్. ఆరే మహేందర్. రవి నాయక్. శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

సోదరులతో కలిసి భర్త హత్యకు భార్య యత్నం

అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడిన వ్యక్తి

లక్నో, నేటిధాత్రి:

ఒక మహిళ తన భర్తను చంపేందుకు సోదరులతో కలిసి కుట్రపన్నింది. దీంతో కొందరు గూండాలతో కలిసి అతడ్ని కొట్టారు. కాళ్లు, చేతులు విరగ్గొట్టారు. ఒక చోట గొయ్యి తవ్వి సజీవంగా పాతిపెట్టేందుకు ప్రయత్నించారు. (Wife Plots Husbands Murder) అయితే ఒక వ్యక్తి అక్కడకు రావడంతో వారంతా పారిపోయారు. ఈ నేపథ్యంలో అదృష్టవశాత్తు అతడు బతికిపోయాడు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో ఈ సంఘటన జరిగింది. రాజీవ్ అనే వ్యక్తికి 2009లో సాధనతో పెళ్లి జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు. గ్రామంలో సొంత ఇల్లు ఉన్నది. అయితే భార్య బలవంతంపై బరేలీలోని అద్దె ఇంట్లో రాజీవ్ నివసిస్తున్నాడు. ఒక డాక్టర్ వద్ద అసిస్టెంట్‌గా అతడు పనిచేస్తున్నాడు. కాగా, భర్త రాజీవ్ హత్య కోసం భార్య సాధన కుట్రపన్నింది. భర్తను చంపాలని తన ఐదుగురు సోదరులకు చెప్పింది. ఈ నేపథ్యంలో కొంతమంది కిరాయి గూండాలతో కలిసి రాజీవ్‌ను హత్య చేసేందుకు వారు ప్రయత్నించారు. జూలై 21న రాత్రి వేళ ఇంటి వద్ద ఉన్న అతడిపై 11 మంది వ్యక్తులు దాడి చేశారు. రాజీవ్‌ను కర్రలతో కొట్టారు. అతడి కాళ్లు, చేతులు విరగ్గొట్టారు. తీవ్రంగా గాయపడిన రాజీవ్‌ను సమీపంలోని అటవీ ప్రాంతానికి వాహనంలో తీసుకెళ్లారు. సజీవంగా పాతిపెట్టేందుకు అక్కడ గొయ్యి తవ్వారు. ఇంతలో ఒక వ్యక్తి అటు రావడం చూసి వారంతా అక్కడి నుంచి పారిపోయారు. మరోవైపు తీవ్ర గాయాలతో కదలలేక, కనీసం నోరు విప్పలేని స్థితిలో ఉన్న రాజీవ్‌ను ఆ వ్యక్తి చూశాడు. అంబులెన్స్ కోసం ఫోన్ చేశాడు. దీంతో అతడ్ని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, కోడలు, ఆమె సోదరులు తన కుమారుడ్ని కొట్టి చంపేందుకు ప్రయత్నించినట్లు రాజీవ్ తండ్రి తెలుసుకున్నాడు. దీంతో పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశాడు. తన కుమారుడి హత్యకు యత్నించిన అత్తింటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

1,95,000 రూతో పాఠశాలకు 30 బెంచీలు బహుకరణ

♦ గ్రామ యువ నాయకులు రామసహాయం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో

మరిపెడ నేటిధాత్రి

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని రాంపురం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు తరగతి గదిలో కింద కూర్చొని విద్యాభ్యాసన చేస్తున్న విద్యార్థుల సమస్య ను గుర్తించి రాంపురం గ్రామవాసి ఐనా తెలంగాణ గ్రామీణ బ్యాంకు రిటైర్డ్ మేనేజర్ రామసాయం అశోక్ రెడ్డి,తనయుడు రీజినల్ కమిషనర్ ప్రావిడెంట్ ఫండ్ డిపార్ట్మెంట్ 2 కమిషనర్ చెన్నై.రామసహాయం వివేక్ రామన్ రెడ్డి పాఠశాల విద్యార్థులకు 1,95,000 రూతో 30 బెంచీలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి విద్యార్థులే,బావి తరానికి భవిష్యత్తు అని,విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగా అవకాశాలు తెచ్చుకోవాలని కొన్నిఆదారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న నా వంతు సహాయ సహకారం చేస్తానని స్పష్టం చేశారు. అదేవిధంగా విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఏల్ది మల్లయ్య గౌడ్,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మ్యానిఫెస్టోలో పెట్టిన

బీసీ అంశాలను అమలు చేయాలని నిరసన ప్రదర్శన

మంచిర్యాల, నేటిధాత్రి:

మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన బీసీ అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు.నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి వస్తే మ్యానిఫెస్టోలో పెట్టిన బీసీ అంశాలను నెరవేరుస్తానని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 18 నెలలు అవుతున్న ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడం అంటే కేవలం బీసీ సమాజాన్ని మభ్యపెట్టడం అవుతుంది. ఇప్పటికైనా ఈ అంశాలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.అమలు చేయవలసిన బీసీ అంశాలు..మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హైదాతో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి.ప్రభుత్వ సివిల్ కన్స్ ట్రాక్షన్ మెంటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం,రిజర్వేషన్లు కల్పించాలి.చిరు వ్యాపారులకు విద్యార్థుల ఉన్నత విద్య కోసం 10 లక్షల వరకు పూచి కత్తులేని వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి.బీసీ కార్పొరేషన్లు అలాగే ఫెడరేషన్ల కింద నమోదైన ప్రతి సొసైటీకి ఎన్నికల నిర్వహణ మరియు 10 లక్షల ఆర్థిక సహాయం అందించాలి.అన్ని జిల్లా కేంద్రాలలో 50 కోట్లతో కన్వెన్షన్ హాల్ ప్రెస్ క్లబ్ స్టడీ సర్కిల్ లైబ్రరీల క్యాంటీన్లతో కూడిన ప్రొఫెసర్ జయశంకర్ బీసీ ఐక్యత భవనాలు ఈ ఐక్యత భవనాలలోనే బీసీ సంక్షేమ శాఖ కార్యాలయాల ఏర్పాటు చేస్తామని అనేక అంశాలను మానిఫెస్టోలో పెట్టి బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించడం అంటే బీసీ సమాజాన్ని మభ్యపెట్టడమే అవుతుంది ఇప్పటికైనా ఈ అంశాలను తూచా తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.లేనిపక్షంలో ఈ అంశాలను బీసీ సమాజం దృష్టికి తీసుకువెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ముందట దోషిగానిలబెడ తామనిహెచ్చరి స్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకన్న,జిల్లా కార్యదర్శి శాఖ పురం భీమసేన్,ఏదునూరు రమేష్,కీర్తి బిక్షపతి,చంద్రగిరి చంద్రమౌళి,రంగు అశోక్,గుండా రాజమల్లు,వేముల అశోక్, ఆరెందుల రాజేశం, అంకం సతీష్,జక్కం పూర్ణచందర్,తదితరులు నాయకులు పాల్గొన్నారు.

చిరంజీవి అభిమాని కుటుంబానికి

వెలిచాల రాజేందర్ రావు సాయం అందజేత

కరీంనగర్, నేటిధాత్రి:

మెగా స్టార్ చిరంజీవి అభిమాని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు శుక్రవారం కరీంనగర్ జిల్లా కొత్తపెల్లి(హ)లోని వెలిచాల ప్రజా కార్యాలయంలో ఇరవై వేల చెక్కును అందజేశారు. కమలాపూర్ మండలం శనిగరం గ్రామానికి చెందిన చెరిపెల్లి కిరణ్ కుమార్ గత ఇరవై సంవత్సరాల నుంచి చిరంజీవి అభిమానిగా ఉంటూ అనేక సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించారు. మూడు సంవత్సరాల క్రితం కిరణ్ కుమార్ మృతి చెందాడు. కిరణ్ కుమార్కు భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో కిరణ్ కుమార్ భార్య, పిల్లలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం మెగాస్టార్ చిరంజీవి దృష్టికి వచ్చింది. దీంతో చిరంజీవి సూచనల మేరకు చిరు స్నేహితుడు బస్వారాజ్ శ్రీనివాస్ భారత సహకార సేవా ఫోరం ద్వారా కిరణ్ కుమార్ పిల్లల చదువుల కోసం ప్రతి ఏటా ఇరవై వేల ఆర్థిక సాయం అందిస్తున్నారు. పిల్లలు చదువు పదవ తరగతి పూర్తయ్యే వరకు ఈసాయం అందజేయనున్నారు. ఈనేపథ్యంలో బస్వారాజ్ శ్రీనివాస్ ఆర్థిక సాయం కింద పంపించిన ఇరవై వేల రూపాయల చెక్కును కిరణ్ కుమార్ భార్య చెరిపెల్లి స్వప్నకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అందజేశారు. రాబోయే రోజుల్లో కిరణ్ కుమార్ కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని రాజేందర్ రావు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో చిరంజీవి యువత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల వెంకటేష్, కోడూరి హరికృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఓదేలు స్వంత అన్నా మాకు భూమి విక్రయించాడు

▶▶ బాట స్థలాన్ని బర్ల ఫామ్ గా మార్చుకున్నాడు.

▶▶ ఆ స్థలాన్ని ఖాళీ చేపించాలని మున్సిపాలిటీ కి పిర్యాదు చేశాం.

▶▶ ఇందులో ఎమ్మెల్యే కు ఎలాంటి సంబంధం లేదు.

▶▶ విలేకర్ల సమావేశంలో ముంజూర్ నగర్ భూభాధితుల వెల్ల

భూపాలపల్లి నేటిధాత్రి

భూపాలపల్లి జిల్లా ముంజూర్ నగర్ లో రెండు రోజుల క్రితం కురాకుల ఓదెలు లలిత దంపతులు తను బర్ల కోసం వేసికున్న షెడ్డు తమ భూమిలోనే ఉన్నాయని భూభాధితుల పేర్కొన్నారు. శనివారం భూపాలపల్లి ప్రెస్ క్లబ్ లో భూమికి సంబందించిన డాకుమెంట్స్ పత్రాలతో వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి పత్రలు లేకున్నా తాము కొనుగోలు చేసిన రోడ్డును కబ్జా చేసి ఓదేలు షెడ్డు నిర్మించదని అన్నారు. అయితే ఆ భూమికి సంబంధించి 2010 లొ కొనుగోలు చేసిన దొంతుల వేణుమాధవ్ సర్వే నెంబర్ 192లో అట్టి భూమిని కూరకుల రాజయ్య దగ్గర కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వేణు మాధవ్నుండి 2015 లో 31 గుంటల భూమి ని మేకల రమేష్ కొనుగోలు చేసుకుని రిగిస్ట్రేషన్ చేసుకున్నామని అన్నారు. ఆ భూమి కొనుగోలు అగ్రిమెంట్ లో మెయిన్ రోడ్డు నుండి 33 ఫీట్ల దారిని తీసి ఇచ్చారని తెలిపారు. అప్పటి నుండి ఓదేలు దారి భూమిలో బర్ల ఫామ్ వేసుకొని తమను ఇంబందులు పెట్టున్నారని అన్నారు. దింతో జిల్లా ఎస్పీ కి, మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేయడంతో సరైన సర్వే చేసి అభూమి రోడ్డుకు ,పక్కనే ఉన్న పాఠశాలకు సంబంధించిన రోడ్డు అని నిర్దారించి,అషెడ్డు ను కులగొట్టాడం జరిగిందన్నారు. అయితే దీన్ని అదును చేసుకొని స్థానిక ఎన్నికల్లో మెప్పు కోసం... కొంతమంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే వెంక టర మణ రెడ్డి కలిసి కురాకుల ఓదెలు,లలిత దంపతులను తప్పుదోవ పట్టించి ఎమ్మెల్యే ను బాధానాం చేస్తున్నారని అన్నారు. ఆ భూమి కి సంబంధించిన దొంతుల వేణుమాధవ్, మేకల రమేష్ ఆ భూమికి సంబంధి ంచిన అన్ని రకాల లింక్ డాక్యుమెంట్లను మీడియా సమావేశంలో చూపించారు. ఈ సమావేశంలో భూభాధితులు టెంట్ రమేష్ రాపర్తి ఆమర్నాథ్, మోగిలి తదితరులు ఉన్నారు. ఫొటోస్.

నందమూరి బాలకృష్ణ నటించిన

భగవంతు కేసరి సినిమాకు అవార్డుకు

వనపర్తి నేటిదాత్రి

తెలుగు సినిమా 71వ జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా మా భగవంత్ కేసరి హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నటించిన సినిమా పురస్కారానికి ఎంపిక ఆయన %శీ% కు వనపర్తి లో బాలకృష్ణ అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నా మని డి బాలరాజు ఒక ప్రకటన లో తెలిపారు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కేన్సర్ రోగుల పట్ల మరిన్ని సేవలు అందించాలని అలాగే అవార్డులు పొందాలని కోరారు ఈకార్యక్రమంలో వనపర్తి జిల్లా బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు దస్తగిరి ,సెక్రెటరీ బాలరాజు ,మోహన్ సాగర్, అశ్విని రమేష్, నాగరాజు చారి ,గంధం కృష్ణయ్య, కొత్తగొల్ల శంకర్ ,కె ఆంజనేయులు, శివ తదితరులు పాల్గొన్నారు

రామాలయాన్ని ఎండోమెంట్ కు అప్పగించడం దారుణం

▶▶ ఇది భక్తుల మనోభావాలు దెబ్బతీయటమే.

▶▶ మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి

రామయంపేట ఆగస్టు 2 నేటి ధాత్రి (మెదక్)

మెదక్ రామాలయాన్ని ఎండోమెంట్కు అప్పగించడం దారుణమని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. ఇందుకు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా లేనివిధంగా ఎండోమె ంట్కు అప్పగించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికి భక్తుల మనోభావాలు దెబ్బతీయటమే అన్నారు. ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా గుట్టుచప్పుడు కాకుండా రామాలయాన్ని ఎందుకు ఎండోమెంట్కు ఇచ్చారు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం ఈ జీవోను రద్దు చేయాలని అన్నారు. అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసుకొని ఈ విషయంలో పోరాటం చేస్తామని అన్నారు. ఎండోమెంట్లో కలిపే పరిస్థితి వస్తే ముందస్తుగా ప్రకటన చేసి అభిప్రాయాలు తీసుకోవాల్సింది పోయి ఎవరికి తెలియకుండా ఎండోమెంట్లో కలపడం సమంజసం కాదన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాని ఘనంగా జరుపుదాం

గుండాల(భద్రాద్రికొత్తగూ డెం జిల్లా),నేటిధాత్రి: గుండాల మండలకేంద్రంలో ఆగస్టు 9న జరగబోయే ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు తీర్మానించారు. పార్టీలకు అతీతంగా ఆదివాసీ వివిధ పార్టీ నాయకులు, మేధావులు వివిధ సంఘాలు, నాయకులు ఉద్యోగులు, విద్యార్థులు, ఆశ వర్కర్స్ అంగనివాడి టీచర్స్ వివిధ గ్రామాలనుండి రైతులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చెయ్యాలని తుడుందెబ్బ ఆదివాసీ హక్కుల పోరాట సమితి కోరారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు పూనెం శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు వజ్జ యర్రయ్య, గుండాల మండల అధ్యక్షులు గోవిందా నర్సింహారావు, మండల కార్యదర్శి మోకాళ్ళ మహేందర్, మండల కోశాధికారి జవ్వాజి జోషి పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
3-08-2025 ఆదివారం

ఎస్ బి ఐ నుండి రెండు లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత

నెక్కొండ, నేటిధాత్రి: నెక్కొండ మండలంలోని వాగ్య నాయక్ తండ కు చెందిన స్వామి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా నెక్కొండ ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ ఐలేష్ మృతుడి భార్య సునీతకు రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ ఐలేష్ మాట్లాడుతూ ఎస్బిఐ బ్యాంకులో స్వామి 436 రూపాయల ఇన్సూరెన్స్ ను చేయడంతో రెండు లక్షల బీమా చెక్కును మృతుడి భార్య సునీతకు అందజేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఎస్బిఐ ఇన్సూరెన్స్ ను తప్పక కట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ ఎస్బిఐ బ్యాంకు సిబ్బంది, నెక్కొండ మాజీ జెడ్పిటిసి సరోజ హరి కిషన్ పాల్గొన్నారు.

చర్చకు మేము సిద్ధం వేదిక ఎక్కడో చెప్పండని

- బి.ఆర్.ఎస్ నాయకుల దోపిడీని ప్రజలు అడ్డుకొని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారు
- కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో కేవలం 20 మసాలా పాలనలో జరిగిన అభివృధి
- వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వంకటయ్య

వర్ధన్నపేట. (నేటిధాత్రి): బి.ఆర్.ఎస్ నాయకుల దోపిడీని ప్రజలు అడ్డుకొని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారు. బిఆర్ ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో కేవలం 20 మసాలా పాలనలో జరిగిన అభివృధి మరియు ఎస్సీ, ఎస్టీల సంక్షేమము గురించి చర్చకు మేము సిద్ధం వేదిక ఎక్కడో చెప్పండని బిఆర్ ఎస్ నాయకులను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ %ఉ% కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు నరుకుడు వంకటయ్య ప్రశ్నించారు. బి.ఆర్.ఎస్ పాలనలో వర్ధన్నపేట నియోజక వర్గంలోఅప్పటి మీ బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే తన కాంట్రాక్ట్ ను అభివృద్ధి చేసుకున్నాడే తప్ప ఏనాడూ నియోజకవర్గ అభివృద్ధి గురించి ఆలోచించలేదు అని ప్రశ్నించారు. ఆనాడు బి.ఆర్.ఎస్ నాయకులు మాత్రం సీఎం రిలీఫ్ ఫండ్ నుడి మొదలుకొని దళిత బంధు వరకు 30 % పర్సెంట్ కమిషన్ లు వసూళు చేసుకున్నది నిజం కదా...? అని నీలాదిశారు. ఆనాడు మీ(బి.ఆర్.ఎస్) పార్టీ కార్యకర్తలు రోడ్ల మీద ధర్నాలు చేసింది వాస్తవం కాదా? మీరు నాయకులు నలుగురికి దళిత బంధు ఇప్పించేది పోయి,మీరే దళిత బంధు తీసుకున్నారు,మీ కంటే పేదవాళ్ళు దళితులు లేరా.మీరా విమర్శించేది. ఆనాడు బి.ఆర్.ఎస్ నాయకులు గ్రామపంచాయతీల నుండి మొదలుకొని రాష్ట్ర స్థాయి వరకు సెటిల్ మెంట్లన్ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలలో జరిగినట్లు అనేక సందర్భాల్లో కూడా

పత్రికలో వచ్చినవి మర్చిపోయారా . మేము ఏ రోజు కూడా మార్కెట్ యార్డులో ప్రెస్ మిట్లు పెట్టలేదు దీని పై కూడా బహిరంగ చర్చకు మేము సిద్ధం అందుకు బారాస నాయకులు సిద్ధమా అని నీలదిశారు మేము పెట్టిన ప్రెస్ మీట్స్ అన్నియు కూడా ప్రజలకు ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వాటి వాస్తవాలు తెలియ పర్చడం కోసం ప్రెస్ మీట్స్ ఇచ్చినాము. రాజకీయాలు అనుభవం అని చెప్పుకుంటున్న మీకు కనీసం మేము ఇచ్చిన ప్రెస్ మీట్స్ మార్కెట్ యార్డ్, క్యాంప్ కార్యాలయమా తెలుసుకోలేక పోయారంటే అధికారం లేదు అనే దేరుద్దేశం తప్ప వేరే కాదని ఈ నియోజకవర్గ ప్రజలకు అర్థమవుతుంది. అయినా ఎవ్వరూ ఎన్ని అవాక్కులు, చేవాక్కులు పెలిన ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుంది ప్రజల కోసం పోరాడుతుంది. మా నాయకుడు ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు నిత్యం ప్రజా క్షేత్రములో ఉంటూ ప్రజలతో మామేకమవుతూ ప్రజల యోగక్షేమలు తెలుసుకుంటూ నియోజక అభవృద్ధి కోసం పరితపిస్తూ అన్ని రంగాల్లో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్న తిరును చూసి బిఆర్ ఎస్ నాయకులకు మింగుడు పడక ఓర్వలేని తనముతో కాంగ్రెస్ పార్టీ నాయకుల పై అక్కసును వెళ్ళగక్కుతున్నారు.బిఆర్ ఎస్ నాయకుల తిరును నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారు. బిఆర్ ఎస్ నాయకులగ్రా తస్మా జాగ్రత్త అని హెచ్చరించారు.

వయోవృద్ధులకు మెరుగైన వైద్యసేవలందించాలి

- వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి నిర్మలా గీతాంబ

వరంగల్/హన్మకొండ, నేటిధాత్రి (లీగల్): తెలంగాణా లోనే రెండవ అతిపెద్ద ప్రభుత్వ వైద్యశాలయైన మహాత్మాగాంధీ స్మారక వైద్యశాలతో పాటు అన్నీ ప్రభుత్వ వైద్యశాలలలో వయోవృద్ధులకు మెరుగైన వైద్యసేవలందించాలని శ్రీమతి నిర్మలా గీతాంబ అన్నారు. శనివారం రోజున మహాత్మాగాంధీ స్మారక వైద్యశాలలో 'సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్' హనుమకొండ వారి అధ్వర్యంలో వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం-2007 పై ఏర్పాటుచేసిన శిక్షణ సదస్సులో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయోవృద్ధులకు ప్రత్యేక వార్డులను ఇతర సౌకర్యాలను ఏర్పాటుచేసి వారికి మర్యాదపూర్వకమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రతి కుటుంబంలో కొడుకులు, కోడళ్ళు, కూతుళ్ళు.. ఇంటిలోని పెద్దవారిపట్ల ప్రేమ గౌరవ మర్యాదలతో మెలగాలని, వీరిని చూసి ఇంట్లోని పిల్లలుకూడా పెద్దవారితో సన్నిహితంగా ప్రేమగా మెలుగుతారని, అప్పుడు కుటుంబంలో చక్కని వాతావరణం

నెలకొంటుందని అన్నారు. వారు ఇచ్చిన ఆస్తులను అనుభవిస్తూ వారిని వృద్ధాశ్రమాలలో వేయడం తగదని అన్నారు. ప్రజలకు వైద్యశాలలపై విశ్వాసం పెరిగేవిధంగా వైద్యులు, ఇతర సిబ్బంది సేవలందించాలని అన్నారు. ఈ సందర్భంగా వారు తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఎం.జి.ఎం. సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ గారు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎంజీఎం సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఎం.జి.ఎం. లో సీనియర్ సిటిజన్స్ కి మంచి వైద్య సేవలు అందిస్తున్నామని, వారికి ప్రత్యేక ఓ.పి. విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేస్తామనీ అన్నారు. కార్యక్రమంలో 'హెల్పేజ్ ఇండియా' సంస్థ రాష్ట్ర కో ఆర్డినేటర్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్స్ సమస్యలపై హెల్పేజ్ ఇండియా సర్వే లోని ప్రధానాంశాలను తెలుపుతూ '2007 తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం' సీనియర్ సిటిజన్స్ కోసం చేసిన ముఖ్యమైన చట్టాలను, మరియు వైద్య సేవలకు సంబంధించిన చట్టాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి-సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ ఎం. సాయికుమార్, సమన్వయకర్త డా. మమత, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, రిటైర్డ్ డి.ఎస్.పి దామెర నర్సయ్యగారు, ఓరుగల్లు వినియోగదారుల రక్షణ సమితి అధ్యక్షులు, హనుమకొండ సి.డబ్ల్యు.సి సభ్యులు కజాంపురం దామోదర్, కార్యవర్గ సభ్యులు నాగులగాం నర్సయ్య, మార్క రవీందర్ గౌడ్, సత్యనారాయణ, గంటి సాంబయ్య, గంగారపు యాదగిరి, వైద్య సిబ్బంది, నర్సులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కపట నాటకం

- స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామని భయంతోనే కాంగ్రెస్
- బీసీల రిజర్వేషన్లు అడ్డుపెట్టుకొని ఎన్నికల ను ఆపుతుంది
- భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి జడ సతీష్

వర్ధన్నపేట (నేటిధాత్రి): బీసీ రిజర్వేషన్లను అమలు చేసే విషయంలో కాంగ్రెస్ పార్టీకి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు కనుకనే ఆర్డినెన్సు ఉత్తర్వుల పేర్లతో కాలయాపన చేస్తుంది తప్ప రిజర్వేషన్లను అమలు చేసే చిత్తశుద్ధి లేక బీసీలను మోసం చేస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి జడ సతీష్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్ గారికి పంపేటప్పుడు ఆ బిల్లు ఆమోదం పొందదని తెలిసి కూడా న్యాయపరమైన ఇబ్బందులు ఉన్నాయని తెలిసి కూడా కేంద్ర ప్రభుత్వంపై నిందలు మోపడం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని బదనానం చేసి బీసీ రిజర్వేషన్ల అమలను ఆలస్యం చేయడం కోసం మరియు దానివల్ల స్థానిక సంస్థల ఎన్నికలను మరింత ఆలస్యం చేసి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తగ్గించుకోవడం కోసం మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది తప్ప బీసీల అధికారంలో కూర్చోబెట్టడానికి కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదని సతీష్ అన్నారు. బీసీలకు అధికారం ఇచ్చే ఆలోచనకాంగ్రెస్ పార్టీ ఉంటే బీసీని ముఖ్యమంత్రి చేయాలని మరియు రాష్ట్ర మంత్రివర్గంలో పదిమంది బిసి మంత్రులను తీసుకోవాలని కానీ అటువంటి పని చేపట్టని కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లపై కపట నాటకం ఆడుతుందని వారి పార్టీలో మరియు ప్రభుత్వ పదవుల్లో 42% కేటాయించి వారి చిత్తశుద్ధి చాటుకోవాలని

కాంగ్రెస్ పార్టీని జడ సతీష్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలు నమ్మే పరిస్థితిలో బీసీలు లేరని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీలో ధర్నా చేస్తాం రాష్ట్రపతిని కలుస్తాం అనే మాటలు మానుకొని బీసీలకు న్యాయపరమైన రిజర్వేషన్లు కల్పించే పనిపై దృష్టి పెట్టి పనిచేయాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.

అంగన్వాడీలో తల్లిపాల పట్ల అవగాహన

నర్సంపేట, నేటిధాత్రి: తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నర్సంపేట -4 అంగన్వాడీ కేంద్రంలో స్థానిక అంగన్వాడీ టీచర్ సల్లభారతి ఆధ్వర్యంలో తల్లిపాల పట్ల తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెక్టార్ సూపర్వైజర్ రమ హాజరై మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు ఇచ్చే పాలను ముర్రుపాలు అంటారని వాటిని త్రాగించడం ద్వారా బిడ్డకు నిరోధకశక్తి వెంటనే అందుతుందని తెలిపారు. ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా తల్లి బిడ్డల ఆప్యాయత పెరగడంతో పాటు ఆరోగ్యవంతమైన బిడ్డను తయారుచేసిన వారవుతారన పేర్కొన్నారు.బిడ్డకు ఆరు నెలలు పూర్తి అయ్యేంతవరకు ఎలాంటి పోతపాలు, సీసాపాలు ఇవ్వవద్దని ఆ తర్వాత అంగన్వాడీ

కేంద్రాలలో ఇచ్చే బాలామృతాన్ని బిడ్డకు తినిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ,అంగన్వాడీ టీచర్ గౌసియా, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు భాగ్య,అర్పి రజిత,ఆశ కార్యకర్త రమ,తల్లులు మౌనిక,సువార్త,అనూష,శ్రీలేఖ, అనిత,జ్యోతి, సుమలత,నాగజ్యోతి, సౌమ్య, వజ్రమ్మ, శోభ,రాజా తల్లులు పాల్గొన్నారు.

హనుమకొండలో వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభం

హన్మకొండ, నేటిధాత్రి: హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల కోసం ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే మరియు రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి వృద్ధులతో సంభాషించిన ఆయన, తరువాత తలసీమియా పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ముందుగా ఎమ్మెల్యేకు రెడ్ క్రాస్ చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు ఘన స్వాగతం పలికారు. పూలమొక్క అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ మాట్లాడుతూ, 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచితంగా డాక్టర్ల సేవలు, చెస్, క్యారమ్ వంటి ఆటల సౌకర్యం అందిస్తామన్నారు. వృద్ధులు సమయం విలువైనదిగా గడిపే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 37 డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో హనుమకొండలో రాష్ట్రంలో మొట్టమొదటిగా ఈ సెంటర్ ప్రారంభమవడం గర్వకారణమని తెలిపారు. రెడ్ క్రాస్ రక్తదానం, ఇతర సేవలకు రాష్ట్రంలో తొలి స్థానంలో నిలుస్తున్న హనుమకొండ రెడ్ క్రాస్ పాలకవర్గాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రెడ్ క్రాస్ సేవలకు మరింత తోడ్పాటు అందించాలని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని హనుమకొండ రెడ్ క్రాస్ సందర్శించేవిధంగా ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులకు చేనేత కళాకారులు తయారు చేసిన టవెల్స్ తో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యేకు పాలకవర్గం షీల్డ్ అందించి సత్కరించింది. ఈ కార్యక్రమంలో డా. పి. విజయచందర్ రెడ్డి (చైర్మన్), బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఈ.వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు), జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, డా. ఎం. శేషుమాధవ్, బిళ్ల రమణ రెడ్డి, మహిళా శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి జె. జయంతి, డిఆర్‌డిఓ పీ.డి. యం. శ్రీను, హనుమకొండ డిఎంహెచ్ఓ ఎ. అప్పయ్య, కేయూ ఈ సి సభ్యులు కే. అనిత రెడ్డి, వృద్ధులు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి
- పారిశుద్ధ్యం,తాగునీటి, విద్యుత్ సరఫరా పై ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలి.
- రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల శాసనసభ్యులు.

కాశిబుగ్గ నేటిధాత్రి పరకాల నియోజకవర్గంలో 15 16 17 వ డివిజన్ లలో పలు అభివృద్ధి పథకాల కింద చేపట్టి కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గం పరిధిలోని 15,16,17 డివిజన్ల పురోభివృద్ధిపై నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ భాజ్ పాయి లతో కలిసి బల్దియాలోని మేయర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. 15,16,17 డివిజన్లలో అభివృద్ధి పనుల పురోగతి, పారిశుద్ధ్యం నిర్వహణ,మంచినీటి, విద్యుత్ సరఫరాకు సంబంధించిన పలు సమస్యలపై సమీక్షించడం జరిగింది. ?ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూసాధారణ నిధులు,15వ ఆర్థిక సంఘం నిధులు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్,స్టాంప్ డ్యూటీ నిధులతో మూడు డివిజన్లో సుమారు 727 లక్షల రూపాయలతో 32 అభివృద్ధి పనులు చేపట్టగా అందులో దాదాపు కోటి రూపాయల వ్యయంతో 18 పనులు పూర్తి కాగా,కోటి రూపాయల వ్యయంతో కొనసాగుతున్న రెండు అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని, మిగిలిన పనులకు వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభించాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రణాళిక బద్ధంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు జరగాలని,మురుగు

కాలువలలో పూడికలు తీయడం తోపాటు,చెత్త సేకరణ,ఫాగింగ్,బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమలు ప్రబలకుండా ఆయిల్ బాల్స్ వేయడం జరగాలన్నారు.డివిజన్లలోని కొన్ని ప్రాంతాల్లో తక్కువ నీటి ప్రెషర్ వల్ల నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి సమన్వయం పరిష్కరించాలన్నారు.స్వచ్ఛమైన మంచి నీటిని అందించుటకు ట్యాంకులు ఎప్పటికపుడు శుభ్రం చేస్తూ వాటి వివరాలు ఆయా ట్యాంకులపై ప్రదర్శించాలన్నారు.గాడిపల్లి లో మంచినీటి పైప్ లైన్ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బల్దియాకు సంబంధించిన వార్డ్ ఆఫీసర్,పారిశుద్ధ్య, మంచినీటి సరఫరా,విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు, బల్దియా టోల్ ఫ్రీ నెంబర్లు మూడు డివిజన్లోని ఈ 11 గ్రామాల కూడలిల గోడలపై ప్రదర్శించాలని,ఏమైనా సమస్య ఉత్పన్నమైతే ఆయా ప్రాంతాల ప్రజలు అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవచ్చునని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ఎమ్మెల్యే సమీక్షిస్తూ 404 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించగా అందులో 296 మంది లబ్ధిదారులకు మంజూరు చేయగా,మిగిలిన 108 ఇళ్లను త్వరితంగా లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ధర్నారంలో మహిళల కొరకు నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రేటర్ వరంగల్ లోని 66 డివిజన్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్ట్ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంచార్జ్ ఎస్ ఈ మహేందర్ వివరించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇంచార్జ్ ఎస్ ఈ, సి పి లు మహేందర్, రవీందర్ రాధాకర్, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, ఇంజనీరింగ్, పారిశుద్ధ్య, ఎలక్ట్రికల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పివైఎల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రంజిత్

నర్సంపేట, నేటిధాత్రి: ప్రగతిశీల యువజన సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దుగ్గొండి మండలం దేశాయిపల్లి గ్రామానికి కానుగుల రంజిత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రంజిత్ గతంలో పిడిఎస్యు విద్యార్థి సంఘంలో నర్సంపేట డివిజన్ నాయకుడిగా, దుగ్గొండి ,నల్లబెల్లి మండలాల కార్యదర్శిగా పనిచేసి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేశాడు.కాగా ఇటీవల జరిగిన పివైఎల్ కార్యవర్గ సమావేశంలో రంజిత్ ను గుర్తించి వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసింది. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన కోసం పాటుపడుతానని అన్నారు. యువత వివిధ వ్యసనాలకు గురికావడం వలన యువతను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే పరిమితం చేస్తూ వస్తున్నాయని దీనికి వ్యతిరేకంగా యువతతో పోరాటాలు నిర్వహిస్తానని తెలిపారు.

వెల్నెస్ సెంటర్ ను తనిఖీ చేసిన డిఎంహెచ్వో అప్పయ్య

హన్మకొండ, నేటిధాత్రి, (మెడికల్): హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన ఆవరణలో ఉన్న (ఈ జే ఎచ్ ఎస్) ఉద్యోగులు, జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండావెల్నెస్ సెంటర్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని, అలాగే మందుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు స్టాక్ పరిశీలిస్తూ ఇండెంట్ చేయాలని అనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య సూచించారు. ఈరోజు ఆయన హనుమకొండ జిల్లా ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ నిఖిల్ తో కలిసి తనిఖీ చేశారు. ఏ మందులు అందుబాటులో ఉన్నాయి ,మందుల నిల్వ ఎలా ఉంది అలాగే రికార్డులను పరిశీలించారు. అలాగే ఓపిలో వైద్య సేవల తీరును ల్యాబ్ మరియు ఇతర విభాగాలను ఆయన పరిశీలించారు. మందులతో పాటు ఏ సమస్యలు ఉన్నా ముందుగానే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. చికిత్స నిమిత్తం వచ్చినవారికి ఓపికతో, మర్యాదతో వ్యవహరించి తగిన చికిత్స అందించాలన్నారు. ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ నిఖిల్ డాక్టర్ చరణ్, డాక్టర్ సుస్మిత డాక్టర్ చైతన్య, డెమో వి అశోక్ రెడ్డి, శ్రవణ్ సురేష్ పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ

- బంజారాల జీవన విధానాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని తీజ్ పండుగ తెలియపరుస్తుంది.
- కట్టు,బొట్టు,సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న తీజ్ పండుగ.
- తీజ్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి.
- తీజ్ పండుగను గిరిజనుల జాతీయ పండుగ గా గుర్తించి సెలవు ప్రకటించాలి.
- అడవి దేవతలకు తొమ్మిదిరోజులు నిష్టతో పూజలు.
- పెళ్లి కాని యువతులతో మొలకలు పండుగ నిర్వహణ.
- ప్రతి ఏడాది శ్రావణమాసంలో ఉత్సవాల నిర్వహణ.
- తండాల్లో కొనసాగుతున్న తీజ్ వేడుకలు.

నేటిధాత్రి, గార్ల

ప్రతి ప్రాంతానికీ వర్గానికి సంస్కృతి ఉంటుంది.ఆ సంస్క్రుతిని నిలబేట్టె పండుగలూ ఉంటాయి.అలాంటి పండుగే తీజ్ ఉత్సవం.తెలుగు రాష్ట్రాల్లోని గోర్ బంజారాలు పవిత్రంగా జరుపుకునే వేడుక ఇది.వర్షాలు నిండుగా కురవాలనీ,పంటలు దండిగా పండాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేస్తారు.

తొమ్మిది రోజుల తీజ్ కార్యక్రమాలు...

తొమ్మిది రోజుల కార్యక్రమాలు మొదటిరోజు ఘంవు గాళేరో,రెండవ రోజు బొరాయేరో, మూడవరోజు బోరడీ తీజ్, ఎనిమిదో రోజు డమోలి,9వ రోజు గణ్గోర్, చివరి రోజు కడావ్ తీజ్ టోడేరో తీజ్ వేరాయేరో కార్యక్రమం కొనసాగుతుంది.

లంబాడీ (గోర్ మాటి) ఆరాధ్యదైవం తీజ్ పండుగ...

గిరిజన తండాలో అవివాహిత ఆడపిల్లలు ప్రత్యేకంగా జరుపుకునే పండుగ తీజ్ పండుగ.కాలం మారుతున్న లంబాడీలు మాత్రం తమ సంస్కృతిని,సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. తీజ్ పండుగలో తొమ్మిది రోజుల ఆడపిల్లలకు కఠిన నియమాలు ఉంటాయి.ఉప్పు కారం లేని భోజనం తినాలి.అత్యంత పవిత్రంగా ఉండాలి.భక్తితో దేవతలను పూజించాలి.తండా నుంచి బయటకు అడుగు పెట్టకూడదు.మాంసం నిషేధం. బావి నుంచి నీటిని తెచ్చే బిందెను నేల పై పెట్టకుండా నేరుగా పందిరి పై నీరు పోయాల్సిందే. నృత్యాలు చేసినంత సేపు బిందెను నెత్తిపై పెట్టుకుని నిలబడాల్సిందే. యేటా ఆగష్టు రెండో వారం శ్రావణ మాసంలో తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుతారు.ఇంత గొప్పగా జరుపుకునే సీత్లా భవాని తీజ్ ను ప్రభుత్వ అధికారిక పండుగలుగా ప్రకటించాలని లంబాడీలు కోరుతున్నారు.గిరిజన తండాలలో అవివాహిత ఆడపిల్లలు ప్రత్యేకంగా జరుపుకునే పండుగ తీజ్ పండుగ. తీజ్ కాలం మారుతున్న లంబాడీలు మాత్రం తమ సంస్కృతిని సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు.తీజ్ పండుగలో కఠోర నియమాలు,దప్పుల మోతలు,కేరింతలు, ఆటపాటలు,నృత్యాలు, అన్నాచెల్లెళ్లు,అక్కాతమ్ముళ్ల, అనుబంధాలు బావా మరదళ్ల అల్లరి చేష్టలు ఉంటాయి.తొమ్మిది రోజుల పాటు వేడుకలు జరుగుతాయి.ఈ పండుగ బతుకమ్మను పోలి ఉంటుంది. గోధుమ మొలకలను ఎనిమిది రోజులపాటు పూజించి తొమ్మిదవ రోజు నిమజ్జనం చేస్తారు.ఉత్సవాలను పెళ్లి కాని ఆడపిల్లలే నిర్వహిస్తారు. వీరికి తండా పెద్దలు,సోదరులు సహకరిస్తారు.వర్షాకాలం ఎర్రని ఆరుద్ర పురుగు వచ్చే సమయానికి పండుగ జరుపుతారు.గోధుమ మొలకలను తీజ్ గా పిలుస్తారు.బతుకమ్మను పూలతో అలంకరించి గోధుమలను నానబెట్టి తీజ్ మొలకలను పూజించడం ఆనవాయితీ.

గ్రామ పెద్దల అనుమతి తోసుకుని ఈ ఉత్సవాలు జరుగుతాయి...

తీజ్ పండుగ మొదట ఎలా ప్రారంభమవుతుందంటే తాండాల్లోని అందరు తాండావాసులు ఆ తండకు చెందిన ముఖ్యమైన నాయకున్ని నాయక్ " అంటారు. అతని ఆధ్వర్యంలో సమావేశమై పండుగ విశేషాలపై నిర్ణయాలు తీసుకుని "నాయక్" అనుమతితో అంగడికి వెళ్లి వెదురుతో తయారు చేసిన చిన్నచిన్న గుల్లలని తీసుకొని వస్తారు.ఐతే ఒక ఇంటిలో ఎంతమంది పెళ్లికాని ఆడపిల్లలు ఉంటారో అన్ని వెదురు గుల్లలు తీసుకువచ్చి వాటిని అందంగా రంగు, రంగుల నూలు దారాలతో, గవ్వలతో, ముత్యాలతో పూసలతో బాసింగాలు కట్టి పెళ్ళి కూతురులా అందంగా ఆ గుల్లలని ముస్తాబు చేస్తారు.ఈ పండుగను పెళ్లికాని ఆడపిల్లలు శ్రావణపూర్ణిమ రోజు ఉదయం లేచి ఇంటిని, వాకిలిని శుభ్రం చేసి అందంగా ముగ్గులు వేసి, అందంగా ముస్తాబై కొత్తబట్టలు ధరించి "నాయక్ " ఇంటికి చేరుకోని అక్కడి నుండి గండు చీమలు గుల్లు కట్టిన నల్లని మట్టిని తీసుకురావడానికి అడవికి వెళ్తారు.ఇనుప గుల్లలో ఆ మట్టిని తీసుకు వచ్చి ఆరబెట్టి శ్రావణమాసంలో వచ్చే రాఖీపూర్ణిమ రోజు సాయంత్రం తండ నాయకుని ఇంటి ఆవరణలో అందరు సమావేశమై నాయక్ అనుమతితో అందంగా అలంకరించిన వెదురు గుల్లల్లో నల్లని మట్టిని నింపి అందులో నాయక్ భార్య నాయకణ్ దుకాణం నుండి తెచ్చిన నానబెట్టిన గోదుమలను చల్లడంతో ఈ ఉత్సవం ప్రారంభమౌతుంది.తొమ్మిది రోజుల పాటు వరి నాట్లు వేయడం పూర్తి కాగానే తండా పెద్ద నాయక్ అనుమతి తోసుకుని ఆడపిల్లలు పండుగకు సన్నాహాలు చేసుకుంటారు ఇంటింటికీ వెళ్లి పెద్దల ఆశీర్వాదం తీసుకుంటారు. విరాళాలు సేకరిస్తారు.అంగడికి వెళ్లి గోధుమలు శెనగలు ఇతర సామాగ్రి తెచ్చుకుంటారు.గోధుమలను నానబెట్టడానికి దుస్సేరు తీగలతో బుట్టలను అల్లుతారు.పుట్టమట్టిని తెచ్చి అందులో మేక ఎరువు కలుపుతారు.మెదట తండా నాయక్ చేత ఎరువు కలిపి మట్టిని పోయించి గోధుమలను చల్లిస్తారు.తండాలో పాడి పంటలు పచ్చగా ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, సీత్లా మేరామా మతాను వేడుకుంటారు.తొమ్మిది రోజులు బుట్టలో నీళ్ళు పోస్తారు.గోధుమలను నానబెట్టాక రేగు ముళ్ళు గుచ్చుతారు.ఈ సమయంలో వరుసకు బావ అయ్యేవారు వాటిని కదిలిస్తారు.అయినా ఆడపిల్లలు సహనంతో ఉంటారు.గోధుమలు మంచిగా మొలకెత్తితే పంటలు బాగా పండుతాయని తండా పెద్దలు భావిస్తారు.చుర్మోను.రొట్టెలను బెల్లంతో కలిపి చేసే ముద్ద మేరామా భవానికి సమర్పిస్తారు. జంతువులను బలి ఇస్తారు. దీన్నే కడావో అంటారు.బలి ఇచ్చిన మేక మాంసాన్ని ప్రతి ఇంటికి పంపిస్తారు.తీజ్ వద్ద ఆటపాటలతో ఆనందంగా గడుపుతారు.

తీజ్ నిమజ్జన కార్యక్రమం...

కఠిన నియమాలు ఎనిమిదో రోజున మట్టితో చేసిన ఆరాధ్య దేవతల ప్రతి రూపాలను పూజించి వాటికి పెళ్ళి చేస్తారు. తమకు డోక్రీలుగా ఉహించుకొని పెళ్లి అయితే పుట్టిల్లు వదిలి వెళ్లాల్సి వస్తుందని ఏడుస్తారు.సోదరులు ఓదార్చుతారు.తొమ్మిదో రోజున తీజ్ నిమజ్జనానికి బంధుమిత్రులను అహ్వానించి వేడుకలు జరుపుతారు.తండా నాయక్ బుట్టలను ఆడపిల్లలకు అందిస్తారు.బుట్టనెత్తుకున్న ఆడపిల్లలు అన్నదమ్ముల ఆశీర్వాదం తీసుకుంటారు(ఇది రాఖీ పండుగను పోలి ఉంటుంది) తరువాత నిమజ్జనానికి బయలుదేరుతారు.ఇది అద్భుత సన్నివేశం ఈ తొమ్మిది రోజుల అమ్మాయిలకు కఠిన నియమాలు ఉంటాయి.ఉప్పు కారం లేని భోజనం తినాలి అత్యంత పవిత్రంగా ఉండాలి, మాంసం నిషేధం,బావి నుంచి నీటిని పోయాల్సిందే, నృత్యాలు చేసినంత సేపు బిందెను నెత్తిపై పెట్టుకుని నిలబడాల్సిందే.యేటా ఆగష్టు రెండో వారం శ్రావణ మాసంలో తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుతారు.ఇంత గొప్పగా జరుపుకునే సీత్లా భవానీ తీజ్ ను ప్రభుత్వ అధికారిక పండుగలుగా ప్రకటించాలని లంబాడీలు కోరుతున్నారు.

గనిలో సైడ్ వాల్ కూలి సింగరేణి కార్మికుడు మృతి

మందమర్రి నేటిధాత్రి

మందమర్రి సింగరేణి కేకే 5 గనిలో ప్రమాదం చోటుచేసుకుంది గనిలో సైడ్ కోల్ కూలి ఎస్డిఎల్ ఆపరేటర్ శ్రావణ్ కుమార్ (32) ప్రమాదవశాత్తు మృతి చెందారు రాత్రి రెండో షిఫ్ట్ లో పనిచేస్తుండగా ఎస్ డి ఎల్ మిషన్ మోరాయించగా శ్రావణ్ కుమార్ మిషన్ ను పరిశీలిస్తుండగా ఒక్కసారిగా పక్కనుండి నుండి సైడ్ వాల్ కూలగా మిషన్ సైడ్ కోల్ మధ్యలో ఇరుక్కుపోయాడు అది గమనించిన తోటి కార్మికులు శ్రావణ్ కుమార్ ను గమనించి వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోని మృతి చెందాడు. అధికారుల ఒత్తిడితోనే ఈ ప్రమాదం జరిగిందని కార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అకస్మికంగా తనిఖీ

మందమర్రి నేటిధాత్రి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ మందమర్రి పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దీపక్ నగర్ ను అకస్మికంగా సందర్శించి తగు సూచనలు ఆదేశాలు వైద్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మానస డాక్టర్ జాన్వి సురేఖ మోహన్ బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి వెంకట సాయి పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా వైద్యరక శాఖ అధికారి మాట్లాడుతూ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు వారి ఆధీనంలో ఉన్న ఉపకేంద్రములతో వైద్యులు ఆరోగ్య కార్యకర్తలు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని ఆదేశించినారు అదేవిధంగా ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ఎమ్మెల్యేస్ వీలు సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉండాలని ప్రభావిత ప్రాంతాలలో మున్సిపల్ వార్డులలో వ్యాధులు ప్రబలకుండా అవగాహన కార్యక్రమాలు వైద్య శిబిరంలోని ఏర్పాటు చేయాలని అదేవిధంగా వైద్యాధికారులు మందమర్రి మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులతో సమన్వయం చేసుకుంటూ కీటకజనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ చికెన్ గునియా లాంటిది ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించినాడు అదేవిధంగా వైద్య సిబ్బంది ఈ వర్షాకాలం సీజన్లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలని తీసుకోవాలని ఈరోజు నుండి ఏడు రోజులపాటు బ్రెస్ట్ ఫీడింగ్ వారోత్సవాల సందర్భంగా తల్లులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు అదేవిధంగా అర్బన్ ఆరోగ్య కేంద్రం పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి వైద్య శిబిరంలో ఏర్పాటు చేయాలి వంట చేసేవారు వంటగదిని వంట సామాగ్రిని వంట రూ ములను పర్యవేక్షణ చేసి తగు సూచనలు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించినారు ఈ నెల రోజుల గర్భవతులు ఈటీడీలు నమోదు చేసుకుని వారి వివరములను ఉంచుకొని రోజువారిగా సమీక్ష చేసుకోవాలి అదేవిధంగా ఫాలో చేసుకోవాలి అసంక్రమణ వ్యాధులు 30 సంవత్సరములు పైబడిన వారందరికీ పరీక్షలు చేయడము వాటి వివరములను ఆన్లైన్లో నమోదు చేయడము మందులు అందుబాటులో చేయడం చేయాలని ఆదేశించినారు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న అవగాహన కార్యక్రమాలు ఐఇసి ఆక్టివిటీస్ పైన సంతృప్తి ఎక్సెల్ చేసినారు

జర్నలిస్ట్ రాజేందర్ పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

పరకాల నేటిధాత్రి

హన్మకొండ జిల్లాలో ఇటీవల సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు పెట్టిన తప్పుడు కేసును వెంటనే ఎత్తివేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు.జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు బనాయించిన తప్పుడు కేసు పై మాట్లాడుతూ రాజేందర్ గతంలో దాదాపు పదేండ్లు వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేశారని,ప్రస్తుతం సొంత పత్రికను నడుపుతున్నారని,ఐనవోలు తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై రాజేం దర్ పత్రికలో వరుస కథనాలు ప్రచురించారని తెలిపారు.దీనిని మనసులో పెట్టుకున్న ఐనవోలు తహశీల్దార్ రాజేందర్ పై కుట్రపన్ని పథకం ప్రకారం యూట్యూబర్ సహాయంతో పోలీసులతో కుమ్ముక్కై కావాలని తప్పుడు కేసు నమోదు చేయించి జైలుకు పంపించారని ఆరోపించారు. నీతి,నిజాయితీతో వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు.కావాలని ఒకరిద్దరు రాజేందర్ పై సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని,తప్పుడు ప్రచారాలు చేస్తున్న యూట్యూబర్ ను వదిలేసి ఏ తప్పు చేయని జర్నలిస్టు రాజేందర్ పోలీసులు అక్రమంగా కేసు బనాయించి వేధిస్తున్నారని అన్నారు. ఈ కుట్రపూరిత అక్రమ కేసు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు పెట్టిన కేసును ఉపసంహరింపజేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన భూములు,ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.జర్నలిస్టులపై పోలీసులు పెట్టిన ఆ మ కేసులకు బాధ్యులైన ఐనవోలు తహశీల్దార్,ఎస్ ఐలను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్. చేశారు.ఈ విషయంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టు దామెర రాజేందర్ పై అక్రమ కేసు తొలగించక పోతే మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని మైస ఉపేందర్ మాదిగ హెచ్చరించారు.

రైతుల ఖాతాలో డబ్బులు జమ మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి

నిజాంపేట, నేటిధాత్రి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిఎం కిసాన్ పథకంలో భాగంగా శనివారం రోజున వారణాసిలో ప్రధాని విడుదల చేసిన పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాలో జమ అయ్యాయని నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సోమ లింగారెడ్డి అన్నారు ఈ మేరకు నిజాంపేటలో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 6091 మంది లబ్ధిదారులకు నిధులు జమ అయ్యాయని పేర్కొన్నారు మరో 300 మంది రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు

వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలుగా పిన్నం వసంత నియామకం

వనపర్తి నేటిదాత్రి

వనపర్తి పట్టణ ఆర్య సంఘం మహిళా అధ్యక్షురాలుగా పిన్న%శీ% వసంత నియామకం అయ్యారు ఈ మేరకు నియామక పత్రాన్ని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం నాడు ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు నాగ బంది యాదగిరి పట్టణ అధ్యక్షులు బచ్చురాం ఆర్యవైశ్య నేతలతో కలిసి నియామక పత్రం అందజేశారు గతంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలిగా జిల్లా మహిళా సంఘం నాయకురాలిగా వసంత సేవలు అందించార ని యాదగిరి బచ్చురాం ఒక ప్రకటన లో తెలిపారు ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌ రవ అధ్యక్షులు నాగ బంది యాదగిరి పట్టణ అధ్యక్షుడు బచ్చురాం మాట్లాడుతూ నూతనంగా నియామకం అయిన శ్రీమతి వసంత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి పూజల పై దృష్టి పెట్టాలని ఆర్యవైశ్య మహిళలను గౌరవించి తేడా లేకుండా అందరినీ కలుపుకపోవాలని సూచించారు ఈ మేరకు నరేందర్ దంపతులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఆర్యవైశ్య నేతలు న్యాయవాది అయిత కృష్ణ మోహన్ పూరి బాల్ రాజు శెట్టి మారం బాలీషి దొంత అశోక్ కందికొండ సాయిరాం వేణుగోపాల్ సి పం డ రయ్య మారం బాలీశ్వరయ్యా ఉ ల్లిగడ్డ రమేష్ ఆర్యవైశ్య మహిళలు భక్తులు పాల్గొన్నారు

పాకిస్థాన్‌లో పట్టాలు తప్పిన రైలు 29 మంది ప్రయాణికులకు గాయాలు

డేస్క్, నేటిధాత్రి:

పాకిస్థాన్‌లో రైలు పట్టాలు తప్పిన ఘటనలో 30 మంది ప్రయాణికులు గాయపడ్డారు. లాహోర్ సమీపంలో ఇస్లామాబాద్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది. ముగ్గురు ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. లాహోర్ నుంచి రావల్పిండి వెళ్తున్న రైలు కాలాషా కాకు వద్ద డిరేల్ అయినట్లు పాకిస్థాన్ రైల్వేశాఖ తెలిపింది. లాహోర్‌కు 50 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. రైలుకు చెందిన పది బోగీలు పట్టాలు తప్పాయి. రెస్క్యూ బృందాలు తక్షణమే స్పందించాయి. గాయపడ్డవారిని సమీప ఆస్పత్రికి తరలించారు. డిరేల్ అయిన బోగీల్లో చిక్కుకున్నవారిని తొలగించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం పట్ల దర్యాప్తు చేయాలని రైల్వే శాఖ మంత్రి మొహమ్మద్ హనిఫ్ అబ్బాస్ ఆదేశించారు. ఏడు రోజుల్లోనే రిపోర్టు ఇవ్వాలన్నారు.

జహీరాబాద్: శ్రావణ మాస ఆధ్యాత్మికోత్సవం

జహీరాబాద్ నేటిధాత్రి:

శ్రావణ మాసం పురస్కరించుకొని జహీరాబాద్ అనుభవ మండపంలో రెకులగీ మల్లేశం ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. వారిని మహీంద్రా మహీంద్రా సంస్థ నుండి పదవీ విరమణ పొందిన ఆగూర్ కృష్ణ మోహన్ కి లింగాయత్ సమాజం – రంజోలు తరఫున సన్మానం నిర్వహిం చారు. అదేవిధంగా ఆదివారం వీరన్న పాటిల్ పూజ నిర్వహిం చనున్నారని భక్తులందరు శ్రద్ధాభక్తులతో పాల్గొని ఆధ్యాత్మిక ఫలితం పొందాలని నిర్వాహకులు ఆహ్వానిస్తున్నారు.

గని ప్రమాదంలో మరణించిన కార్మికుడి కుటుంబానికి అండగా ఉంటాం

రామకృష్ణాపూర్, నేటిధాత్రి:

సింగరేణి గని ప్రమాదంలో మరణించిన కార్మికుడు శ్రావణ్ కుమార్ కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం,కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇప్పిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.మందమర్రి డివిజన్ లోని కేకే 5 గనిలో అండర్ గ్రౌండ్ లో ఎస్ డి ఎల్ యాక్టింగ్ గా పనిచేస్తున్న జనరల్ మజ్దూర్ కార్మికుడు రాచపల్లి శ్రావణ్ కుమార్ ప్రమాదంలో మృతి చెందాడు.శనివారం రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో శ్రావణ్

మృతదేహాన్ని పరామర్శిస్తున్న మంత్రి వివేక్

మృతుడిని పరామర్శించిన అనంతరం మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

మృతదేహాన్ని పరామర్శిస్తున్న మంత్రి వివేక్

కుమార్ మృతదేహాన్ని సందర్శించి, మృతదేహానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి నివాళులు అర్పించి,మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం మంత్రి మాట్లాడారు. శ్రావణ్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటామని, ఈ ప్రమాదానికి కారణమైన అధికారుల పై చర్యలు తీసుకునే విధంగా చేస్తామన్నారు.గని ప్రమాదంలో మరణించిన కార్మికుడు శ్రావణ్ కుమార్ కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం,కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.మంత్రి వెంట ఏఐటియుసి జనరల్ సెక్రటరీ వాసిరెడ్డి సీతారామయ్య మృత దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకునేలా చొరవ తీసుకుంటామని అన్నారు. సింగరేణి యాజమాన్యానికి లాభాలపై ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణ పై లేకుండా ఉందని, కార్మికుల రక్షణ కు ప్రత్యేక శ్రద్ధ చూపించేల యాజమాన్యం చొరవ తీసుకోవాలని సిఐటియు నాయకులు రాజీ రెడ్డి,సాంబారి వెంకటస్వామి లు డిమాండ్ చేశారు. పలువురు యూనియన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, పిసిసి సభ్యులు రఘునాథ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్,నాయకులు పాల్గొన్నారు.

సింగరేణికి అవ్వా, అయ్యా లేకుండా అనాధగా మారింది
మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

సింగరేణికి అయ్యా అవ్వ లేకుండా అనాథగా మారిందని, సీఎండి , సంబంధిత మంత్రి , ఎవరు పట్టించుకోకుండా పోవడం వల్లే ప్రమాదాలు జరిగి కార్మికుల ప్రాణాలు పోతున్నాయని మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, మంచిర్యాల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బాల్క సుమన్ అన్నారు, మందమర్రి గని ప్రమాదం లో మృతి చెందిన కార్మికుడు శ్రవణ్ మృతదేహానికి ఆర్కేపి ఏరియా ఆసుపత్రి లో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు, కార్మికుల రక్షణ మీద శ్రద్ధ పెట్టక అవినీతి అక్రమాలు చేస్తున్నారని మండి పడ్డారు, మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ బాబు, రామిడి కుమార్,టీబీజీకేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, మాజీ కౌన్సిలర్లు రెవెల్లి ఓదెలు, అనిల్ రావు, పోగుల మల్లయ్య, మహేష్ నాయకులు పాల్గొన్నారు.

వివాహ కార్యక్రమంలో పాల్గొన్న టీజీఐడిసి మాజీ చైర్మన్

జహీరాబాద్ నేటిధాత్రి:

మొయినాబాద్ జెపిఎల్ కన్వెన్షన్ లో జరిగిన పస్తాపూర్ వాస్తవ్యులు ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంగారెడ్డి గారి కుమారుడు శంకర్ రెడ్డి (సి.ఆర్.పి.ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్) మనీషా రెడ్డి (ఐ.పి.ఎస్.) గార్ల వివాహ విందు వేడుక ల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టీజీఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ వారితో పాటు మాజీ కౌన్సిలర్లు మోతిరామ్ జహంగీర్ యూనస్ రాములు నేత నాయకులు శ్రీకాంత్ బి జి సందీప్ అరుణ్ బాల్రెడ్డి పాల్గొన్నారు.

ప్రకృతి నియమాలను నిరంతరం ఆచరించాలి

- వాస్తవికత,శాస్త్రీయత, మానవీయ విలువల ఆధారంగా జీవించాలి.
- గుడ్డిగా దేన్ని నమ్మకూడదు.
- నిరంతరం పరిశీలించాలి, పరీక్షించాలి, ఫలితాలను సరిచూసుకోవాలి.
- మనిషి మానసిక భావనలో దైనందిన జీవితంలో ప్రకృతి ఆధారంగా మార్పు రావా
- విశ్వంలో జీవం పుట్టుక, మనుగడకు గాలి,నీరు,భూమి, అగ్ని, ఆకాశం అత్యంత అవసరం.
- విశ్వ జంపాల, న్యాయవాది మరియు విశ్వ సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు.

నేటిధాత్రి, గార్ల:

మనిషి మానసిక భావనలో,దైనందిన జీవితంలో ప్రకృతి ఆధారంగా మార్పు రావాలని విశ్వ సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు, న్యాయవాది విశ్వ జంపాల అన్నారు.శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రకృతి-పరిరక్షణ విద్యార్థుల పాత్ర, పంచ కారకాలు సృష్టి కి మూలాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ జంపాల మాట్లాడుతూ,అమానవీయ విలువలతో కూడిన మానవ జీవన సంస్కృతి, నాగరికతలను భూమి,గాలి, నీరు,అగ్ని,ఆకాశం అనే పంచభూతాల సైద్ధాంతిక అవగాహనతో మానవీకరించాలని అన్నారు. విశ్వంలో జీవం పుట్టుక, మనుగడకు గాలి,నీరు, భూమి, అగ్ని,ఆకాశం అత్యంత అవసరం అన్నారు. నేటి నాగరిక మానవులు అనాగరికంగా వ్యవహరిస్తూ ప్రకృతిలోని వనరులను ధ్వంసం చేస్తూ విధ్వంస సంస్కృతికి వారసులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నేటి మానవులలో కొందరు అత్యాశతో కూడిన సంపద, ఆధిపత్యం,అధికారం కోసం సాటి మానవులతో విపరీతమైన ఘర్షణ పడుతున్నారని అన్నారు.అశాస్త్రీయతను,శాస్త్రీయతగా ప్రజల చేత నమ్మిస్తూ, సకల జీవరాశులకు,సమస్త ప్రకృతికి వినాశకారిగా మారుతున్నారని అన్నారు. పంచభూతాలే సృష్టి మూలాలు,పంచభూతాలే పదార్థం, పదార్థమే యదార్థం, యదార్థమైనదే ప్రకృతి అని అన్నారు. ప్రకృతి నియమాలను ఉల్లంఘించి, మానవులు సృష్టిస్తున్న విధ్వంసానికి నిరంతరం భారీ మూల్యం చెల్లిస్తున్నారు అని అన్నారు.మానవులు ప్రకృతి సహజ వనరుల పరిరక్షణకు బద్ధులై ఉండాలి,అత్యాశతో కూడిన అనవసర వినియోగం, విధ్వంసానికి పూనుకోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మోటివేషన్ స్పీకర్ వజ్రం నాగేశ్వర రావు,ఎన్ఎస్ఎస్ విభాగం బాధ్యులు వేముల రవీందర్,డాక్టర్ శ్రీనివాస్,జి. సోమన్న, కళాశాల విద్యార్థులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నర్సంపేట, దుగ్గొండి,నేటిధాత్రి:

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.దుగ్గొండి మండలం గుడ్డెలుగులపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం స్థానిక ఎన్నికలకు ముందస్తు ప్రణాళికలో భాగంగా నిర్వహించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గుడ్డెలుగులపల్లి గ్రామంలో 16 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధిని తుంగలో తొక్కి అప్పులపాలు చేసి రాష్ట్రాన్ని అధోగతి చేసి ప్రజలను పట్టించుకోలేదని నేడు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బిఆర్ఎస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ మండల పార్టీ నిత్యం ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఓలిగే నర్సింగరావు, గ్రామ క్లస్టర్ ఇంచార్జ్ బొల్లాపెల్లి రాము గౌడ్ ,క్లస్టర్ ఇంచార్జ్ మట్ట రాజు యాదవ్, మండల కార్యదర్శి అమ్మ రోహిత్,ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్,కోశాధికారి జంగిలి రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిలి నగేష్, మండల యూత్ నాయకులు తోరూరి రవి, గుండకారి సునీల్,కొలుగూరి సుమంత్,గ్రామ నాయకులు రమేష్, నరసయ్య, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో పోటీలలో మహాదేవపూర్ బాలికల పాఠశాల విద్యార్థులు

మహాదేవపూర్, (నేటిధాత్రి)

మహదేవపూర్ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాల నుండి మాడిగ అక్షిత ఎనిమిదవ తరగతి,పండుల గణేష్ ఎనిమిదవ తరగతి, 11 తెలంగాణ స్టేట్ జూనియర్ అండ్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ జేఎన్ఎస్ స్టేడియం హనుమకొండలో ఈనెల మూడు, నాలుగవ తేదీలలో జరుగుతున్న అథ్లెటిక్ ట్రయల్లాన్ విభాగంలో పాల్గొంటున్నారని ఆ పాఠశాల పిడి గురుసింగ పూర్ణిమ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. సరిత మాట్లాడుతూ మా విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు చెప్పారు. రాష్ట్రస్థాయిలో పాల్గొని మన పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

పుట్టిన శిశువుకు ముర్రుపాలు పట్టించాలి

చిట్యాల, నేటిధాత్రి:

చిట్యాల మండల కేంద్రంలోని చిట్యాల సెక్టార్ తరపున చిట్యాల వన్ సెంటర్ సంధ్యారాణి టీచర్ ఏర్పాటుచేసిన తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో జయశ్రీ హాజరై తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. గర్భం ధరించిన ప్రతి మహిళ డెలివరీ అయిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని,ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు తాగించాలని, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగిస్తూ, అదనంగా బాలమృతం తినిపించాలని, సమతల ఆహారం, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వర్షాకాలము అయినందున పరిశుభ్రమైన మంచినీటిని తాగాలని వివరించారు. ఈ ప్రోగ్రాం లో ఒక బాబుకు అన్నప్రాసన, ఇద్దరు పిల్లలకు అక్షరాభ్యాసము చేయించి జెండా ఊపి ర్యాలీ తీయనైనది.ఈ కార్యక్రమంలో జయప్రద సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్స్, భాగ్యలక్ష్మి, అరుణ, భాగ్యమ్మ, సుజాత, జ్యోతి ఆశా వర్కర్ మిగతా 25 మంది టీచర్స్ ఎక్కువ సంఖ్యలో మహిళలు హాజరైనారు.

అసత్య ఆరోపణలు చిల్లర రాజకీయాలు మానుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి.

చిట్యాల, నేటిధాత్రి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు మండల కేంద్రంలో కస్తూరిబా హాస్టల్ తనిఖీ చేసి సౌకర్యాలు లేవనడం సిగ్గుచేటని గత పది సంవత్సరాల కాలంలో హాస్టలను పట్టించుకోలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు, గత పది సంవత్సరాల కాలంలో హాస్టల్ పిల్లలు దొడ్డన్నతో తింటే ఒక్కరోజు వచ్చి చూడలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈరోజు సన్న బియ్యం తింటుంటే ఓ ర్చుకోలేక గండ్ర సత్తెన్న పై ఆరోపణ చేస్తున్నారని అన్నారు, ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే తన చిల్లర రాజకీయాలు చేయొద్దని అలాగే గత పాలకుల కాలంలో కస్తూర్బా స్కూలు వర్షంతో తడిసి ఉరుస్తుంటే

పట్టించుకోని మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే సత్తన్న ఎమ్మెల్యే గెలిచినాక 20 లక్షల తో అభివృద్ధి పనులు చేసి పిల్లలకు సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు దీని జీర్ణించుకోలేక హాస్టల్ల సందర్శన పేరుతో వంటలు బాగా లేవనడం సౌకర్యాలు లేవనడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు, స్థానిక సంస్థల ఎలక్షన్ల కోసం ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య రాష్ట్ర నాయకులు దబ్బేట రమేష్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమారు గుంటూరు పల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దున నాగరాజు కాంగ్రెస్ నాయకులు బుర్ర శ్రీనివాసు, మార్కండేయ, రాజమౌళి, గుమ్మడి సత్యనారాయణ, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేస్తుంది

- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తాం.
- కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి
- మూతపడిన ప్రభుత్వ పాఠశాల రీఓపెన్ చేసిన మంత్రి వివేక్

రామకృష్ణాపూర్, నేటిధాత్రి: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేస్తుంది అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.22 సంవత్సరాల క్రితం రామకృష్ణాపూర్ పట్టణంలోని కాకతీయ కాలనీలోని మూతపడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను శనివారం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి రీ ఓపెన్ చేశారు. మూతపడిన పాఠశాలను రీఓపెన్ చేయించేందుకు వేస్తుందని అందులో భాగంగానే మూతపడిన పాఠశాలలను రీ ఓపెన్ చేస్తున్నామని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అర్హులైన వాళ్లందరికీ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి రేషన్ కార్డులు అందించారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా అందించలేదని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందిస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించామని, ఇందిరమ్మ ఇండ్లు సైతం నిర్మించుకునేందుకు సొంత స్థలం కలిగిన వారు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, మండమర్రి ఎంఈఓ దత్తమూర్తి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, పీసీసీ సభ్యులురఘునాథ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీని వాస్, గోపతి రాజయ్య ,మాజీ చైర్ పర్స న్ జంగం కళ, మాజీ వైస్ చైర్మన్ విద్యా సాగర్ రెడ్డి గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కృషిచేసిన స్థానిక కాంగ్రెస్ నాయకుడు పాల రాజును మంత్రి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట

ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

నర్సంపేట, నేటిధాత్రి:

నర్సంపేట పాకాల మహిళా బ్యాంకులో స్నేహితుల దినోత్సవం వేడుకలు అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా పెండెం రాజేశ్వరి మాట్లాడుతూ ఈ లోకంలో తల్లితండ్రుల తర్వాత స్వచ్ఛమైన ప్రేమను పంచేది స్నేహితులే అని అన్నారు. కష్టసుఖాల్లో తోడుండి మంచి చెడులను ఆలోచింపజేసే స్నేహితులను ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్యాంక్ కార్యదర్శి ఇమ్మడి పద్మ, డైరెక్టర్ గొర్రె రాధా, గండు శ్రీదేవి, వనజ, మంజుల, మాణిక్యం, స్పందన, కీసర,విజయతోపాటు పలువురు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి, నేటిధాత్రి

శనివారం రేగొండ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) ను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో స్వయంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి భోజనం, వసతి, విద్యా ప్రమాణాలు,బోధన గుణనిల్వ వంటి అంశాలపై విద్యార్థులను,ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని అన్నారు.గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసిందని,విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదు అని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయలేనీ వారు ఇప్పుడు హాస్టల్స్ సందర్శించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.పాఠశాలలో కొరతలున్న

వసతులు, మౌలిక సదుపాయాలపై స్పందించిన ఆయన, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి అని సూచించారు. భవిష్యత్లో ఇలాంటి పాఠశాలల పరిరక్షణపై మరింత శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గూటిజు కిష్టయ్య, పిఏసిఎస్ చైర్మన్ విజ్జన్ రావు,సంబధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఫ్రెండ్షిప్ డే వేడుకలు

యాదాద్రి భువనగిరి, నేటిధాత్రి

చౌటుప్పల్ :చౌటుప్పల్ పట్టణం లో గల గ్రీన్ గో పాఠశాలలో శనివారం రోజున స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు నెలలో మొదటి ఆదివారం రోజున నిర్వహించే ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని విద్యార్థిని విద్యార్థులు నిర్వహించారు ఈ సందర్భంగా వారు స్వతహాగా తయారుచేసిన ఫ్రెండ్షిప్ బ్యాండ్ స్నేహ బంధానికి గుర్తుగా ఒకరికొకరు కట్టుకొని తమ స్నేహం చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలుపుకున్నారు.విద్యార్థులు స్నేహానికి సంబంధించిన పాటలను పాడి నృత్యాలు ప్రదర్శించారు, స్నేహం యొక్క గొప్పతనం గురించి చక్కగా ఉపన్యసించారు, ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మనిషి జీవితంలో అత్యున్నతమైన బంధం స్నేహబంధమేనని స్నేహానికి కుల, జాతి, మత, వర్ణ భేదాలు, ధనికా పేద, ఆడ మగ బేధాభిప్రాయాలు లేనటువంటి కల్మషము లేని మనుషుల మనస్సుల కలయికని తెలియజేశారు .అదేవిధంగా ప్రపంచమంతా వసుదైక కుటుంబంగా స్నేహంగా కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి , ఉపాధ్యాయులు ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .

ఆరోగ్యమే మహా భాగ్యం జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేష్ బాబు

భూపాలపల్లి నేటిధాత్రి

కోర్టులో పనిచేసే న్యాయవాదులు, ఉద్యోగులు ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు అన్నారు. అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో శనివారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ప్రధాన న్యాయమూర్తిగారు మాట్లాడుతూ ఆధునిక యుగంలో బిజీ జీవితాలను గడుపుతున్న తరుణంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. బి.పి, షుగర్, ఈ.సి.జి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. శ్రీనివాస చారి ప్రధాన కార్యదర్శి వి. శ్రవణ్ రావు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని మేడికవర్ హాస్పిటల్, శరత్ కంటి హాస్పిటల్ డాక్టర్లు వారి సిబ్బంది, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కాన్స్టేబుళ్లు పాల్గొన్నారు.

తోటి సహ చర మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత

♦ దాతృత్వం చాటుకున్న మండల టాక్సీ డ్రైవర్స్" ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

కేసముద్రం, నేటిధాత్రి కేసముద్రం మండల టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కోమటిరెడ్డి రామకృష్ణారెడ్డి అకాల మరణం చెందడం జరిగింది, వారు కేసముద్రం ట్యాక్సీ యూనియన్ లో సభ్యులుగా ఉన్నారు వారికి శనివారం యూనియన్ తరపు నుండి చిలుముల మహేష్ అధ్యక్షుల ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే యూనియన్ సభ్యులంతా వారికి ఎప్పుడు ఏ అవసరమైన ఉన్నామని మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది కార్యక్రమంలో అధ్యక్షులు చిలుముల మహేష్, ఉపాధ్యక్షులు పింగిలి సంతోష్ కోశాధికారి నాగన్న బోయిన నర్సయ్య కార్యవర్గ సభ్యులు సిలువేరు గణేష్ సభ్యులు గాడి పెల్లి సంతోష్ రావుల అనిల్. పాల్గొనడం జరిగింది

పి ఎం కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడుత నిధుల విడుదల

కాశిబుగ్గ, నేటిధాత్రి

రైతులకు పెట్టుబడి సాయంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం క్రింద 20వ విడత నిధులుశనివారం రోజున ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రైతు ఖాతా లోకి నేరుగా విడుదల ఈ సందర్భంగా దేశ రైతుంగాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం రైతు వేదికలోని వీసీ యూనిట్ లో ప్రత్యక్ష ప్రసారం చెయ్యడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి ఎస్సి కార్పొరేషన్ ఈ డి సురేష్ కుమార్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మండలంలో 7079 మంది రైతులకు కిసాన్ సన్ నిధి క్రింద ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ. 6000 మూడు విడుతలలో,ఒక విడుతకు రూ. 2000 చొప్పున లబ్ది చేకూరుతుందన్నారు. ? అనంతరం ఏ వో హరిప్రసాద్ మాట్లాడుతూ మండలంలో ఇంకా 573 మంది రైతులు ఫిజికల్ వెరిఫికేషన్ చేయించుకోవాల్సి ఉందని,929 మంది రైతులు ఈ కేవైసీ చేయించుకోవాల్సి ఉందన్నారు.వెంటనే పెండింగ్ ఉన్నరైతులు అట్టి పనులు వెంటనే పూర్తి చేసుకొని ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి లబ్ది పొందాలని కోరుతున్నాము. అంతకుముందు గంగదేవి పల్లి గ్రామంలో ఏరువాక సాగుబడి రైతు అవగాహన కార్యక్రమం గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో హరిప్రసాద్ మాట్లాడుతూ రైతులు ప్రస్తుతం పత్తి పంటలు తెలుసుకోవలసిన జాగ్రత్తల నుంచి అవగాహన కల్పించడం జరిగింది. రైతులు యూరియాను తక్కువ మోతాదులో ఎక్కువసార్లు వేసుకోవాలని పురుగు మందులతో కలిపి చల్లకూడదని తెలిపారు.రసం పీల్చే పురుగుల ఉధృతిని తెలుసుకోవడానికి జిగురు అట్టలను వాడాలని,ఎసిఫేట్, మోనోక్రోటోఫాస్ మందులను ఎట్టి పరిస్థితుల్లో కలిపి వాడరాదని,పంట తొలి దశలో నీమ్ ఆయిల్ ను విస్తృతంగా వాడాలని సూచించారు.నానో ఏరియా నానో డిఏపి ఎరువులను వాడడం వల్ల 80 నుంచి 90 శాతం నత్రజని ఎరువు మొక్కకు అందుతుందన్నారు. మొక్కలపై ఉదయం సాయంత్రం వేళలో మాత్రమే పురుగు మందుల పిచికారి చేయాలని జిని,ధర్మారం ఏఈవో కావ్య,కూసం రాజమౌళి మరియుచెప్పారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ ఏఈఓ ర రైతులు పాల్గొన్నారు. పి. హరి ప్రసాద్ బాబు మండల వ్యవసాయ అధికారి గీసుగొండ.

పరకాల సుందరీకరణ చేసి అభివృద్ధి చేస్తా

- పట్టణంలోని పలు వార్డులలో ప్రర్యటించిన ఎమ్మెల్యే
- వరద ముంపు నుంచి కాపాడేందుకు నివేదిక రూపొందించాం

పరకాల నేటిధాత్రి

శనివారం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలిసి శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా 19వ వార్డు పరిధిలోని పాత సిఎంఎస్ గోదాం వద్ద,14 వ వార్డు పరిధిలోని పాత మసీద్ వాడ, గండ్ర వాడలో జరుగుతున్న డ్రైనేజీ పనులను అధికారులతో కలిసి పరిశీలించి,పలు సూచనలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల పట్టణం ముంపుకు గురి కాకుండా ప్రణాళికాబద్ధంగా అంచలవారిగా నగరాన్ని తలపించేలా సుందరీ కరణ చేసి అభివృద్ధి చేస్తానని అందుకు ప్రజల సహకారం అవసరమని,కొద్దిపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయం అవుతున్నాయని,ఒక ప్రణాళిక ప్రకారం మున్సిపాలిలో శానిటేషన్ వ్యవస్థ,డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి వ్యవస్థ ను ఏర్పాటు చేస్తున్నామని వర్షాలకు వచ్చే వరదకు అనుకూలంగా ప్రధానంగా నూతన డ్రైనేజీ పనులను ప్రారంభిచామన్నారు.సుమారు 24 కోట్లతో పరకాల పట్టణ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేశామని,అభివృద్ధి పనులలో పట్టణ ప్రజలకు తాత్కాలికంగా ఇబ్బందులు కలగచ్చు గాని,భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.అమృత్ పథకం కింద మంచినీటి వ్యవస్థ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.పట్టణం వరద ముంపు నుంచి కాపాడేందుకు తీసుకోవల్సిన చర్యలతో నివేదిక రూపొందించామన్నారు.గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వలన పట్టణ అభివృద్ధి వెనుకబడింది అని,తమ స్వలాభం కోసమే గత ప్రభుత్వ పాలకులు ప్రారంభించిన పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి అన్నారు.అంతకుముందు 18వ వార్డులో ఇందిరమ్మఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.14 వ వార్డు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,కుంకుమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొలిగూరి రాజేశ్వరరావు,కమిషనర్ కే.సుష్మ,ఏఈ రంజిత్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యాడా శ్రీనివాస్,మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ పంపిణీ కార్యక్రమం

తంగళ్ళపల్లి నేటిదాత్రి

తంగళ్ళపల్లిమండలంలో భారతీయ జనతా పార్టీ తంగళ్ళపల్లి.మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు వే న్నమనేని శ్రీధర్ రావు. ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ తాడూరు మరియు మండపల్లి పాఠశాలలో కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు కేంద్రమంత్రి.బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా పురస్కరించుకొని మోడీ గిఫ్ట్ గా సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుంచి కేంద్రమంత్రి స్థాయిగా ఎదిగిన బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని మోడీ గిఫ్ట్ గా సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అలాగే. గ్రామాలలో ప్రజలకు మోదీ లాగా. బండి సంజయ్ కుమార్ లాగా ప్రజలందరూ ఆదర్శంగా తీసుకొని ఎంతో ఎత్తుకు ఎదగాలని వారి ఆశయాలను నెరవేర్చాలని కోరుతూ. పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు పుట్టినరోజు సందర్భంగా మోడీ గిఫ్ట్ గా సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ముందు ముందు ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవాలని. ఈ సందర్భంగా తెలియజేస్తూ ఇట్టి సైకిల్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఇట్టి కార్యక్రమంలో. పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్. ప్రధానోపాధ్యాయులు బూర రవీందర్. కూన బోయిని వేణు. మండపల్లి పాఠశాల ఉపాధ్యాయులు గుండ్లపల్లి ఆరాధన. బిజెపి ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు. కోస్నా వినయ్ ఉపాధ్యక్షులు రెడ్డి మల్ల ఆశీర్వాద్. బూత్ అధ్యక్షులు బొల్గాం భాస్కర్ గౌడ్. ఎల్లయ్య. బక్క శెట్టి రాజు. మండపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు గోనపల్లి శ్రీనివాస్ రెడ్డి. గుర్రం రంజిత్ గౌడ్. రెడ్డి మల్ల సుందర్. కొత్వాల వామన్ నగునూరి నరేష్. గోపి సురేష్ ఇటికల మహేందర్ నాగుల శ్రీనివాస్. సురేష్. బాల మల్లేశం. జీవన్ రెడ్డి. శ్రీనివాస్ నవీన్ రెడ్డి. నక్క బాలకిషన్ ఆర్ఎంపీ తదితరులు పాల్గొన్నారు

నాణ్యమైన విత్తనాలు విత్తనాలను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్



జహీరాబాద్ నేటిధాత్రి: ఝరాసంగం మండలంలోని కప్పాడ్ గ్రామంలో పలు పంటలను వ్యవసాయ అధికారి వెంకటేశ్ సందర్శించడం జరిగింది. అందులో భాగంగా గ్రామంలో నాణ్యమైన విత్తనాలు సంబంధించిన పెసర పంటను సందర్శించడం జరిగింది ప్రస్తుతం పెసర పంట 60 రోజుల దశ లో ఉంది దీనికి పోతదశలో ముఖ్యంగా పోషకాల లోపం లేకుండా 19:19:19 ఒక కిలో ఎకరానికి మరియు పత్తి. పంటను సందర్శించడం పంటల దిగుబడికి విడతల వారిగా కాంప్లెక్స్ ఎరువులు మరియు ముఖ్యంగా యూరియా వాడకం తగ్గించాలి నానో యూరియా స్ప్రే చేసుకోవాలి ఇందులో వ్యవసాయ విస్తరణ అధికారి హరి కృష్ణ, రైతులు రమేష్, నర్సింలు, కృష్ణ పాల్గొన్నారు.

తల్లిపాలు నవజాత శిశువుకు వెలకట్టలేని సంపద

నేటి ధాత్రి, గార్ల:

శిశువు పుట్టిన అరగంటలోపు తల్లిపాలు అందించడం శ్రేష్టకరమని, పిల్లల ఆరోగ్యం, మనుగడ, పోషణ, అభివృద్ధి తో పాటు తల్లి ఆరోగ్యానికి తల్లి పాలే కీలకమని పెద్దకిష్టపురం అంగన్వాడి కార్యకర్త భూక్యా సంత్ర అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పెద్ద కిష్టాపురం గ్రామపంచాయతీలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంత్ర మాట్లాడుతూ, ఉరుకులు పరుగుల జీవితంతో కొందరు తల్లులకు పాలు పట్టే సమయం దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు శ్రేష్టమని, తల్లిపాలు పుట్టిన బిడ్డకు వెంటనే పట్టించాలని దీని ద్వారా ఆ బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.తల్లి పాలలో మంచి పౌష్టికాలు ఉండి పిల్లవాడు ఎదుగుదలకు మరింత తోడ్పడుతాయని అన్నారు. పిల్లలకు తల్లిపాలు దివ్య ఔషధంగా పనిచేస్తాయని, దీనివల్ల శిశువుకు ఎటువంటి మానసిక వైకల్యం లేకుండా ఉండడమే కాకుండా తల్లిపాల వల్ల బాలలకు ఎలాంటి ప్రాణాంతక వ్యాధులు దరి చేరవని అన్నారు. అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.వీరభద్రం, వేణు కుమార్, రామ, మానస, రమ్య, కళ్యాణి, మమత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడివో గా భాద్యతలు స్వీకరించిన పసరగొండ రవి

నల్లబెల్లి, నేటిధాత్రి:

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పసరగొండ రవి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు గతంలో విధులు నిర్వహించిన నరసింహమూర్తి ఇటీవల పదవి విరమణ పొందడంతో ఆయన స్థానంలో ఎంపీ ఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్న రవికి ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహించేందుకు అధికారులు ఆదేశాలు జారీ చేయగా. బాధ్యతలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా కార్యాలయ సూపర్డెంట్ ఎండి అబిద్ అలీ, సీనియర్ అసిస్టెంట్ శారదామని, నూతన బాధ్యతలు చేపట్టిన రవికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శైలజ, పరంజ్యోతి, టైపిస్ట్ గంగాధర్, ఈ పంచాయతీ ఆపరేటర్ రఘువరన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడిగా సదానందం ఎన్నిక

భూపాలపల్లి, నేటిధాత్రి

భూపా లపల్లి మున్సిపాలిటీ కార్మికులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడిగా సదానందం ఉపాధ్యక్షుడు కల్లేపల్లి తిరుపతి ప్రధాన కార్యదర్శి రాజేందర్ బద్రిని భూపాలపల్లి మున్సిపల్ కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అధ్యక్షుడు సదానందం మాట్లాడుతూ కార్మికులు నామీద నమ్మకంతో నన్ను మున్సిపల్ కార్మికులు అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది వారికి ఎల్లవేళలా అండగా ఉంటూ కార్మికుల సమస్యలను అధికా రుల దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కరిస్తాం అని వారు అన్నారు గౌరవ అధ్యక్షుడు బండారి బాబు ప్రకాష్ కమిటీ సభ్యులు జంపయ్య రాజయ్య మంజుల సునీత సతీష్ రాజేందర్ వెంకన్న రాజబాబు ఎన్నికైనారు కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు

బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదు

- బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్

"నేటిధాత్రి", కరీంనగర్

కరీంనగర్ జిల్లాలో బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ స్థానిక సంస్థల్లో , విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఇందిరా పార్క్ వద్ద ఎమ్మెల్సీ కవితక్క చేపట్టబోయే 72 గంటల నిరాహార దీక్షకు కరీంనగర్ జిల్లా బిసి కులాలు సంపూర్ణ మద్దతు ప్రకటించి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీలకు స్వతంత్రం వచ్చినప్పటి నుంచి నేటివరకు అన్యాయం చేసింది కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలే అని విమర్శించారు. బీసీల పట్ల ఇన్నేళ్లుగా అణచివేత వ్యవహరిస్తూ రెండు పార్టీలైన బిజెపి కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలు చేసిందని మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో, ఉన్నత విద్యలో , ఉద్యోగాల్లో ఇప్పటికీ బీసీలకు అన్యాయం జరుగుతున్న కూడ అధికారంలో ఉన్న పార్టీలు కనీస బాధ్యత లేకుండా వ్యవహరించారని వాపోయారు. గతంలో కాకా కాలేల్కర్ కమిషన్, అధికారికంగా మొదటి వెనుకబడిన తరగతుల కమిషన్ నివేదికను బహిర్గతం చేయని నీచమైన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని మండిపడ్డారు. మొరార్జీ దేశాయ్ ప్రభుత్వ హయాంలో కూడా 50 శాతానికి పైగా ఉన్న బీసీ బిడ్డలకు 40 నియమాలతో కూడిన నివేదికను అణచివేసి , ఎక్కడ బిసి బిడ్డలు రాజకీయాల్లోనూ విద్య ఉద్యోగాల్లోనూ ఉన్నత స్థాయికి ఎదుగుతారని కక్షతో మండల్ కమిషన్ నివేదికను అమలు కాకుండా చేశారని గుర్తు చేశారు. ఎందరో బీసీ మహనీయులు మండల్ కమిషన్ అమలుకు అనేక పోరాటాలు చేస్తే భారతీయ జనతా పార్టీ అడ్డుకొని మండల్ ఉద్యమానికి బదులుగా కమాండల్ ఉద్యమానికి తెరలేపి బీసీ బిడ్డలకు తీవ్ర అన్యాయాన్ని గురిచేసిన చరిత్ర భారతీయ జనతా పార్టీదని ధ్వజమెత్తారు. ఇన్నేళ్లుగా బీసీల పట్ల పోరాటం చేస్తున్నప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం కుమ్మక్కై చోటే బాయ్ – బడే భాయ్ గా రేవంత్ రెడ్డి – మోదీ బీసీ రిజర్వేషన్లు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు ఢిల్లీకి వెళ్లిన బీసీ రిజర్వేషన్ల ప్రస్తావన చేయలేదని రేవంత్ రెడ్డి మూడు రోజులు కాదు డిల్లీలో మూడు నెలలైన డిల్లీలోనే ఉండి పోరాడి బీసీ బిల్లుకు ఉద్యమించాలని కోరారు. తమిళనాడు రాష్ట్రంలో బీసీల కోసం 3 నెలలుగా జయలలిత గారు పోరాటం చేశారని నేటితో 50 సార్లు డిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి గారు మాత్రం బీసీ బిల్లుకు కృషి చేయలేదని మండిపడ్డారు. బీసీ బిడ్డల కోసం ఎమ్మెల్సీ కవితక్క ఉక్కు గుండెతో పోరాట పటిమ నింపుకొని 72 గంటల నిరాహార దీక్షకు పునాది వేయడం హర్షణీయం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు జరిగి ఎమ్మెల్సీ కవిత గారు బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద నిరహార దీక్షకు చేపడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్క బీసీ బిడ్డ భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. యుపిఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం నిరవధిక నిరాహార దీక్షకు సిద్ధమయ్యారునీ ,ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల పాటు దీక్ష చేయనున్నట్లు ఆమె బీసీ బిడ్డల కోసం ప్రకటించారని పేర్కొన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఉన్న బీసీ బిల్లు సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల తీరును ఆమె తప్పుబట్టారు. బీసీలకు రాజ్యాధికారంలో వాటా రావాలని ఆమె చేసే పోరాటానికి బిసి కులాలు సంపూర్ణ ఈ కార్యక్రమంలో కనకయ్య, శ్రీనివా మద్దతు ఇవ్వాలని వారు అన్నారు.స్, కలర్ సత్తన్న, తూల భాస్కర్ రావు, పర్శరం గౌడ్, అనీల్ యాదవ్, పుదరి రాజేశ్వరి గౌడ్, శివరాణి, సంధ్యరాణి, మేకల అంజనేయులు, రత్నాకర్, రాజీ తదితరాలు పాల్గొన్నారు

నేటిధాత్రి®

నిఖార్యమైన వార్తల నిలయం

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

తెలుగు వార్త పత్రిక

ఆదివారం 03-08-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 110 రూ॥ 6.00

నిఖార్యమైన వార్తల నిలయం

నేటిధాత్రి®

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

21

21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

మీ

కట్టా శివ సుబ్రహ్మణ్యం

సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా

8520007444

21

వసంతాల అక్షరోద్యమం

మీ

కట్టా రాఘవేందర్ రావ్

సీఈఓ నేటిధాత్రి దినపత్రిక

9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03

Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

కాన్పు సజావుగా జరగాలంటే.. ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే!

కడుపులో మరో జీవం పెరుగుతున్న దశలో.. కాబోయే తల్లి తనతో పాటు, పసికందు ఆరోగ్యాన్నీ దృష్టిలో ఉంచుకోవాలి. కాన్పు సజావుగా జరిగేందుకు శరీరానికి కొంతమేర కదలికలు అవసరమైనా, ఎక్కువ శ్రమతో కూడిన పనులకు మాత్రం దూరంగా ఉండాల్సిందే.

బరువులు మోయొద్దు అని పెద్దలు చెప్పే మాట శాస్త్రీయమే. బరువైన వస్తువులను మోయడం, అటూ ఇటూ జరపడం వల్ల నడుము, వెన్నె
ముకకు గాయం కావచ్చు. అప్పటికే జారి ఉన్న పెల్విక్ కండరాలు ఇంకాస్త దెబ్బతినవచ్చు.

ఎక్కువసేపు నిలబడే ఉండటం వల్ల కాళ్ల వాపులతో పాటు, నడుము నొప్పి వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మార్నింగ్ సిక్‌నెస్, నిస్సత్తువ ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.

బట్టలు ఉతకడం లాంటి పనులను పూర్తిగా ఒంగిపోయి చేయకూడదు. పొట్ట మీద బరువు పడటం వల్ల, ఈ భంగిమ గర్భిణికి శ్రమ కలిగిస్తుంది. సయాటిక్ నెర్వ్ మీద ఒత్తిడి పెరుగుతుంది.

ఎత్తు ఎక్కడం, అది కూడా ఏదైనా బరువైన వస్తువును పట్టుకుని ఎక్కడం ఏమంత క్షేమం కాదు. గర్భంతో ఉన్నప్పుడు శరీర సమతుల్యత భిన్నంగా ఉంటుంది. కాబట్టి త్వరగా అదుపు తప్పే ప్రమాదం ఉంది.

ఈ సమయంలో పెంపుడు జంతువుల వ్యర్థాలు శుభ్రం చేయడం కూడా మంచిది కాదు. వాటిలోని బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకు దారితీసి.. కడుపులోని బిడ్డ ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు.

పరగడుపున వెల్లుల్లి తింటే ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా ?

వెల్లుల్లి సహజమైన యాంటీబయాటిక్. ఎన్నో రకాలైన ఇన్ఫెక్షన్లను దూరం చేస్తుంది. అందులోనూ, పరగడుపునే తినడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.

- కడుపులోని హానికర బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది.
- నాడీ సంబంధమైన సమస్యల నుంచి ఉపశమనం అందిస్తుంది.
- రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.
- రోగ నిరోధక శక్తిని పెంచి వివిధ రకాల వ్యాధులను ఎదుర్కొనే బలాన్ని ఇస్తుంది.
- రక్తపోటు అదుపు తప్పకుండా చేస్తుంది.
- అజీర్తిని నివారించి, జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది.
- కాలేయం, మూత్రాశయం మరింత సమర్థంగా పనిచేస్తాయి.
- ఒంట్లో పేరుకుపోయిన మలినాలను దూరం చేస్తుంది.
- రక్తప్రసారాన్ని మెరుగుపరిచి, గుండెకు బలాన్ని అందిస్తుంది.

అధిక బరువుతో బాధపడుతున్నారా..

అయితే ఈ డైట్ ఫాలో అవండి..

అధిక బరువు.. చాలామందిని బాధపెడుతున్న సమస్య. సీట్లోంచి కదలనివ్వని నిర్లిప్త జీవనశైలికి తోడు, పోషక విలువల్లేని జంక్ ఫుడ్ కారణంగా.. వయసుతో సంబంధం లేకుండా వేధిస్తున్నది. ఊబకాయాన్ని వదిలించుకునేందుకు ఇంటర్నెట్‌లో చాలా ఉపాయాలే కనిపిస్తాయి. వాటిలో ఒకటి 'మార్నింగ్ బనానా డైట్'. ఉదయం పూట అల్పాహారానికి బదులు అరటిపళ్లు తినడమే ఈ డైట్ ప్రత్యేకత. జపాన్‌కు చెందిన సుమికో అనే ఆరోగ్య నిపుణురాలు రూపొందించిన ఆహార విధానమిది.

ఈ డైట్ ప్రకారం, ఉదయం పూట కడుపు కాస్త నిండుగా అనిపించేంత వరకు అరటిపండ్లు తినాలి. ఈ డైట్ పుణ్యమాని సుమికో భర్త ఏకంగా 17 కిలోలు తగ్గారట. రాత్రి ఎనిమిది గంటల తర్వాత ఏమీ తినకపోవడం%్రా% పాల పదార్థాలు, మిఠాయిలు, కెఫిన్, మద్యం దూరంగా ఉంచడం.. తదితర జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. రోజూ తాజా పండ్లు, కూరగాయలు, సిరి ధాన్యాలు ఆరగించాలి. కాకపోతే, బనానా డైట్ విషయంలో ఓ నిర్ణయం తీసుకునే ముందు వైద్యులను సంప్రదించడం మంచిది.



కొత్తగా జిమ్‌కు వెళ్తున్నారా..

ఆహారంలో ఈ మార్పులు చేసుకోవాల్సిందే!

కొత్త ఏడాది నుంచి జిమ్‌కు వెళ్లాలని తీర్మానించుకునేవారి సంఖ్య ఎక్కువే ఉంటుంది. ఇలాంటివారు ఆహారంలో ఎలాంటి మార్పులు చేసుకోవాలి?

జిమ్‌కు వెళ్లడం ద్వారా శరీరానికి మంచి వ్యాయామం అందించవచ్చు. చాలామంది ఈ సమయంలో కఠినమైన డైటింగ్ పాటిస్తారు. దీనికంటే, సమతుల ఆహారం తీసుకోవడమే మేలు. ప్రాసెస్డ్ ఫుడ్స్, మైదా, నూనెలు, డీప్ ఫ్రైలు మానేయాలి. కొందరు రాత్రిపూట సలాడ్స్ లాంటివి తింటారు. ఖాళీ కడుపుతో పడుకొనేవారూ ఉంటారు.

ఇది మంచిది కాదు. ప్రతీ భోజనంలో ప్రొటీన్ ఉండేలా చూసుకోవాలి. క్యారెట్, కీరా ముక్కలు కలిపిన శనగలు, అలసందలు తీసుకోవచ్చు. సలాడ్, సూప్‌లో పనీర్ ముక్కలు, సోయా లాంటివి వేసుకోవచ్చు. తక్కువ తిన్నా సరే, ప్రొటీన్ తప్పకుండా ఉండాలి. జిమ్ చేసేప్పుడు తీవ్రంగా చెమట పడుతుంది. అందుకే నీళ్లు ఎక్కువ తాగాలి. కసరత్తు చేశాక, సహజంగానే ఆకలి అధికం అవుతుంది. ఆ సమయంలో శరీరానికి తగినంత ఆహారం ఇవ్వాలి.

బ్రేక్‌ఫాస్ట్‌లో పీచు పదార్థాలు, ప్రొటీన్లు తప్పక ఉండాలి.

జిమ్ చేసిన 45 నిమిషాలలోపు ప్రొటీన్ తీసుకోవాలి. అందుకోసం ఎగ్‌వైట్స్, ప్రొటీన్ పొడి కలిపిన నీళ్లు, మొలక ల్లాంటివి సరిపోతాయి. వ్యాయామం చేసేప్పుడు మరీ అలసటగా అనిపిస్తే.. పండ్లు, బాదం, కిస్‌మిస్‌లాంటివి తిని



జిమ్‌కు వెళ్లొచ్చు. క్యారెట్ జ్యూస్ లాంటివీ తాగొచ్చు. వ్యాయామం మధ్యలో నీళ్లు తాగుతూ ఉండాలి. నిమ్మకాయ నీళ్లు, జీరా పానీ లాంటివి ప్రయత్నించొచ్చు. మల్టీగ్రెయిన్ బ్రెడ్ –పీనట్ బటర్, చికెన్ సూప్ ఈ సమయంలో శరీరానికి మేలు చేస్తాయి. వారంలో మూడుసార్లయినా ఆకుకూరలు తినాలి. ఈ సమయంలో ఆహారం పట్ల శ్రద్ధ తీసుకోవడం వల్ల చక్కటి ఫలితాలు ఉంటాయి.

మెరుగైన ఆరోగ్యం కోసం ఏ ఆహారం తీసుకోవాలంటే..!

న్యూఢిల్లీ : ఆరోగ్యం మెరుగుపడేందుకు, జీవన శైలి వ్యాధుల ముప్పు నుంచి తప్పించుకునేందుకు సమతులాహారం తప్పనిసరిగా తీసుకోవాలని పోషకాహార నిపుణలు సూచిస్తున్నారు. నూతన ఏడాదిలో మీ ఆహారపు అలవాట్లు, జీవనశైలిని మార్చుకునేందుకు ఇదే సరైన సమయం. ఆరోగ్యకర జీవనశైలిని అలవరుచుకోవడం న్యూ ఇయర్ రిజల్యూషన్‌గా ఎంచుకోవచ్చు.

మెరుగైన ఆరోగ్యం కోసం పోషకాహార నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. రోజువారీ ఆహారంలో భాగంగా పండ్లు, కూరగాయలు, ప్రొటీన్స్, పప్పు ధాన్యాలు, ఆరోగ్యకర కొవ్వులు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన అత్యవసర పోషకాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఆహారం ద్వారా సమకూరుతాయి. అయితే ఏది తీసుకున్నా



సమతులాహారం మితాహారం తగినంత నీరు తీసుకోవాలి మొక్కల ఆధారిత ప్రొటీన్స్
తీపి పదార్థాలకు చెక్ ఆరోగ్యకర కొవ్వులు మనసుపెట్టి తినడం సోడియం వాడకం తగ్గించాలి

మితాహారంతో పాటు ఇంట్లో తయారుచేసిన ఆహారాన్నే తీసుకోవాలని, ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక మెరుగైన ఆరోగ్యం కోసం ఈ సూచనలు పాటించాలని పేర్కొంటున్నారు.

ఈ వింటర్ సూపర్ ఫుడ్స్‌తో మెరుగైన ఆరోగ్యం సొంతం

చలికాలంలో జలుబు, దగ్గు, జ్వరం వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు ప్రబలుతుంటాయి. అయితే ఆరోగ్యకరమైన ఆహారంతో వీటి బారిన పడకుండా ఇమ్యూనిటీని పెంచుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

వింటర్ సూపర్ ఫుడ్స్‌తో శరీరాన్ని వేడిగా ఉంచుకోవడంతో పాటు ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవచ్చు.

ఎర్ర ముల్లంగిగా పిలిచే టర్నిప్స్ ఈ కాలంలో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వింటర గేమ్ ఛేంజర్‌గా ఎర్ర ముల్లింగిని చెబుతుంటారు. ఈ దుంపలు విటమిన్ సీ, విటమిన్ కేతో మన రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఐరన్ లోపాన్ని అధిగమించేందుకు చక్కగా పనిచేస్తాయి. ఇక స్వీట్ పొటాటో, బాదం వింటర్‌లో ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బాదంలో మెదడు పనితీరును మెరుగుపరిచే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇంకా ఒమెగా 3 పవర్‌హౌస్‌గా పేరొందిన ఫ్లాక్స్ సీడ్స్, వాల్‌నట్స్, చియా సీడ్స్ వంటి

గింజల్లో విటమిన్ ఈ, జింక్ వంటి సూక్ష్మ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇక మాంసాహారులు ఈ సీజన్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లతో పాటు క్యాల్షియం, ఫాస్పరస్, విటమిన్లు, మినరల్స్, జింక్ లభించే ఫిష్‌ను తీసుకోవచ్చు.

లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు.
ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడో సారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు. ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఊఈ) పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. కాగా ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని.. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.

2036 లక్ష్యం

హైదరాబాద్, నేటిధాత్రి:
యువతను క్రీడల వైపు మళ్ళిస్తూ ,అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దుటకు తెలంగాణ క్రీడల పాలసీని తీసుకురావడం జరిగిందని రాష్ట్ర క్రీడల యువజన సర్వీసుల పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. శనివారం హెచ్ఐసీసీలో ఫస్ట్ ఎడిషన్ తెలంగాణ స్పోర్ట్స్ కన్ క్లేవ్ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసులు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే కొత్తగా స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తూ అన్ని క్రీడలకు సముచిత స్థానం కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన ఈ పాలసీ ద్వారా క్రీడలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని అన్నారు. క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ వాటి ప్రాముఖ్యతను పెంచే విధంగా నూతన క్రీడా విధానం అమలు చేస్తూ అమలు చేయుటలో పని చేస్తామని మంత్రి తెలిపారు. ఈ పాలసీ అమలులో గతంలో క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు, దీర్ఘకాలంగా క్రీడల్లో ఉన్న వారు, క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించే వారికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ప్రారంభిస్తున్న క్రీడల పాలసీ క్రీడల అభివృద్ధి కొరకు క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయుటకు దోహదపడుతుందని మంత్రి తన అభిప్రాయాన్ని తెలిపారు. ఈ పాలసీలో పొందుపరి చిన జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహకుల సహాయ సహకారాలు తీసుకొని ఆస్థాయిలో క్రీడల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. 2036లో జరిగే ఒలింపిక్స్ ను లక్ష్యంగా చేసుకొని క్రీడాకారులకు ఆయా క్రీడలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, తమ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే విధంగా క్రీడాకారులకు విధి విధానాలను కల్పిస్తూ ఈ పాలసీకి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపారని మంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం బడ్జెట్లో క్రీడలకు ఎక్కువ నిధులు కేటాయించిందని, క్రీడల స్టేడియాలకు, క్రీడాకారుల వసతులకు, వసతులకు క్రీడాకారులకు కల్పించే మౌలిక వసతులకు అధిక నిధులు కేటాయిం చడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ- చైర్మన్ శివసేనారెడ్డి, అడ్వైజర్ జితేందర్ రెడ్డి, మాజీ మంత్రి వేణుగోపాల చారి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేశ్ రంజన్, వైస్ చైర్మన్ మరియు ఎం.డి. సోనీ బాల, గోపిచంద్ అకాడమీ ఫౌండర్ పుల్లెల గోపీచంద్, ప్రముఖ క్రీడాకారులైన గగన్ నారంగ్, అంజు బాబి జార్జ్, సుమిత్ పాండే, అభినవ్ బింద్రా, రవికాంత్ రెడ్డి, నీలం బాబర్ దేశాయ్, తతగత ముఖర్జీ, సబనాయకన్ విశ్వనాథ్, అడిళ్ళ సుమరివాల, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా మోడీ హవా

ఒంగోలు,నేటిధాత్రి:
అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం- రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి కలుగుతోందని అన్నారు. పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7వేలు జమచేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటిం చారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి...కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 'రైతు కళల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు- ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు- ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు- ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీ-డీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టు-కుని ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీ-తో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా, ఇచ్చినమాట నిలబెట్టు-కోవాలని సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ. 4000 పింఛను గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి
రూ. 32,134 కోట్లు- ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్దిదారులు రెండు నెలలు పింఛను తీసుకోక పోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు- వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీ-న్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీ-న్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు, రైతుల జీవితాలను బాగు చేసేందుకు ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోందని అన్నారు. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి ఉన్నంతలో ప్రకృతి సేద్యం వైపు రైతులు వెళ్లాలి. ఈ ఏడాది పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద 15,424 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాం. నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ-ప్రకాశం జిల్లాలో 90 శాతానికి, కోస్తాలో 70 శాతానికి పెంచాం అని చంద్రబాబు అన్నారు. గతేడాది 1,17,880 హెక్టార్లకు డ్రిప్ విస్తరించాం. దీని వల్ల 1.11 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీనే దేశంలో నెంబర్ వన్ గా ఉంది. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మత్స్య కార సేవలో సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. దీని వల్ల 1,29,178 మత్స్య కార కుటు-ంబాలు రూ.259 కోట్లు- అందించాం. 26 వేల మంది రైతులకు 50 శాతం రాయితీపై రూ.61 కోట్లతో వ్యవసాయ పనిముట్లు- ఇచ్చాం. సాగుకోసం 875 కిసాన్ డ్రోన్లు త్వరలో సేవలు అందించనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టు-కున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు నీరిచ్చాను. రైతులు ఏ వాతావరణంలో ఏ పంట వేయాలో , నీరు ఎప్పుడు ఇస్తామో ముందే చెబుతాం. దాని ప్రకారం పంట వేయమని కోరుతున్నాను. ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లు చేపట్టి రైతులు నష్ట పోకుండా చూశాం. ఇందుకోసం రూ.273 కోట్లు- మంజూరు చేశాం. మామిడి రైతులకు కేజీకి రూ.4 చొప్పున అదనంగా ఇచ్చాం. మొత్తం 4,29,521 మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోళ్లు పూర్తిచేశాం. 50,922 మంది రైతులకు రూ.172 కోట్లు-

చెల్లించాం. రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఇది. 2,358 మెట్రిక్ టన్నుల కోకో కొనుగోళ్లకు కేజీకి రూ.50 చొప్పున రూ.12 కోట్లు- చెల్లించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు- ధర కల్పించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టు-బాటు- ధర కల్పించాం.రూ.8,282 కోట్లతో ఖరీఫ్‌లో 6 లక్షల మంది రైతుల నుంచి 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, రబీలో రూ.4,575 కోట్లతో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం అని బాబు వివరించారు. సబ్సిడీ విత్తనాల నుంచి గిట్టుబాటు- ధర వరకు అండగా నిలిచాం. 2014-2019 మధ్య మా హయాంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చాం. రూ.15,279 కోట్ల రుణ మాఫీ చేశాం. ఉచితంగా భూసార పరీక్షలు జరిపి
1.33 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చాం. ఎన్టీఆర్ జలసిరి కింద బోర్లు వేశాం. 6 లక్షల పంట కుంటలు తవ్వించాం. రూ.1,488 కోట్లతో4.99 లక్షల మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందించాం. రైతు రథం పేరుతో 23,500 ట్రాక్టర్లు సబ్సిడీపైన పంపిణీ చేశామని సీఎం తెలిపారు. ముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికీ తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు- ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు- మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత బీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్ధరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మతులు చేసి ప్రాజెక్టును సంరంక్షించాం. వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్ కి ఫేజ్ వన్ పూర్తిచేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. గతంలో ఎన్నడూ చూడని కొత్త రాజకీయాలు చూస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న ఒక పార్టీ ...అమరావతి ఆడబిడ్డలను వేశ్యలుగా చిత్రీకరించింది. ఆ పార్టీ అధినేత ప్రకాశం జిల్లా పొదిలి వచ్చినప్పుడు ఆడబిడ్డలు క్షమాపణ చెప్పమని కోరగా వారిపై దౌర్జన్యం చేశారు. టీ-డీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని వైసీపీ నేత నల్లపురెడ్డి పశువులా దూషించాడు. పార్టీ అధినేత ఏం చేశాడు? మందలించకుండా.. మా వాళ్లకు చెప్తే చాలు...ఇళ్లలోకి పోయి రప్పా రప్పా లేపేస్తారని అంటు-న్నాడు. బాబాయ్ హత్య విషయంలో నన్నూ ఏమార్చారు. పల్నాడులో వైసీపీ కార్యకర్త ఆయన కారు కిందే పడితే ఎత్తి పొదల్లో పడేశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం లో మామిడికి ధర లేదని మామిడి పళ్లను ట్రాక్టర్ల కింద తొక్కించి రాజకీయ విన్యాసం చేశాడు. నెల్లూరులో జనం వచ్చినట్టు- ఫేక్ వీడియో ప్రదర్శించాడని చంద్రబాబు మండిపడ్డారు. రాజకీయ పార్టీలు ప్రజల కోసం పని చేయాలి. వారి అంతిమ లక్ష్యం అధికారమైనప్పటికీ నైతిక విలువలు, పద్ధతులు, నిబంధనలు, కట్టు-బాట్లు- తప్పనిసరిగా పాటించాలి. జగన్ ను చూసి రప్పా రప్పా, బూతుల పంచాంగం, గొడ్డలి వేట్లు- నేర్చుకోవాలా? పేదల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు నేను పనిచేస్తున్నాను. నేను అభివృద్ధి చేసిన తెలంగాణ ఎలా ఉందో చూశారుగా. అంతకు మిన్నగా ఏపీని 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ గా తయారు చేస్తానని సీఎం చంద్రబాబు తెలిపారు.

బీసీ రిజర్వేషన్‌లు తగ్గించేందుకు కాంగ్రెస్ కుట్రలు

హైదరాబాద్ ,నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం , తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై బట్టకాల్చి మీద వేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. ఇవాళ(శనివారం ఆగస్టు 2) ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు. బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు , బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గతంలో అమలైన 35 శాతం కంటే కూడా రెండు శాతం రిజర్వేషన్లు తగ్గించేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. 20శాతం ఇళ్లలోకి వెళ్లి ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలో జనాభా పెరిగిందని బీసీల జనాభా తగ్గిందని లెక్కలు చెబుతున్నారని తెలిపారు. 42 శాతం పూర్తిగా బీసీలకు రిజర్వేషన్లు దక్కాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీల మెడలు కోసేలా ముస్లింలకు రిజర్వేషన్‌లు ఇవ్వడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని ఉద్ఘాటించారు. గత 70 ఏళ్లలో కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కులగణన చేయని కాంగ్రెస్ తరఫున రాహుల్ గాంధీ పార్లమెంట్ ముందు ముక్కు నేలకు రాయాలని విమర్శించారు కిషన్‌రెడ్డి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విషయంలో మార్పు వచ్చిందో సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి నిలదీశారు. రాష్ట్రంలో ముస్లింలకు అమలవుతున్న 4శాతం రిజర్వేషన్‌లు తొలగించి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కింద ముస్లిం, క్రిస్టియన్‌లకు రిజర్వేషన్‌లు కల్పిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ఏ విషయం లో ఆదర్శమో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాయలో మనం పడకూడదని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అన్ని బీసీ సంఘాలు పోరాటం చేయాలని కోరారు. బీసీలకు బీజేపీ అండగా ఉంటుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

మోడీని ఓడిస్తాం

దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

- సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం
- దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్
- పదవులను త్యాగం చేసిన ఘనత సోనియాది
- రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ
- 75 ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ
- మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం
- కాంగ్రెస్ న్యాయ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తర్వాతే వచ్చాయని తెలిపారు. ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా,గెలిచినా ప్రజల మధ్యే ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని,11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించ ట్లేదని అన్నారు. వక్రమార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు. 2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు